## సెంట్రల్ జైలులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తనిఖీలు

నవతెలంగాణ-కంది



జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిలా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ కందిలోని సెంట్రల్ జైలులో బుధవారం నందు అక్కస్మాతు తనిఖీలు చేపట్టారు. బ్యారక్‌లు, గదులు, వంట గది, బాత్రూంలు పరిశీలించారు. జైలు ఆవరణ మొత్తం తిరిగి.. సదుపాయాలు, భోజనం గూర్చి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వారికీ కావాల్సిన అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్‌కి తెలియజేశారు. వారికీ సమయానికి బెయిల్స్, ములాఖత్ అందుతున్నాయా అని అడిగి.. కేసులు పరిష్కరించేందుకు న్యాయ సేవలు పొందేందుకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని ఖైదీలకు తెలియప రిచారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


1
నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మెదక్
గురువారం | 09 జనవరి 2025 | www.navatelangana.com


## ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన కేంద్ర బృందం

నవతెలంగాణ-కొండాపూర్



మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని నేషనల్ టీం వైద్య బృందం బుధవారం సందర్శిం చారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తు న్న సేవల తో పాటు రికార్డ్స్, ఎన్‌సీడీ ప్రోగ్రామ్స్, వసతి సౌకర్యాలు, పచ్చద నం పరిశుభ్రత, పారిశుధ్యం నిర్వహణ అంశాలతో పాటు ఉపయోగిస్తున్న పరి కరాల నాణ్యత గురించి పరిశీలించారు. రోగులకు అందిస్తున్న చికిత్స పద్దతుల గురించి, ఉపయోగించే పరికరాలను పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది రోగులతో వ్యవహరించే తీరును గమనించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై ఆరాతీ శారు. ఈ కార్యక్రమంలో పీఓఎంసీ హెచ్.డాక్టర్.నాగ నిర్మల, పీఓఎన్‌సీడీ డాక్టర్ శశాంక్, మండల వైద్యాధికారి అనుదీప్, ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామామణి, డాక్టర్స్ జైపాల్, సుకీర్తన, రాకేష్ దీవెన, సిహెచ్ఓ లక్ష్మీనారాయణ, ఎన్‌సీడీ స్టాఫ్ నర్స్ సుజాత, మల్లెపల్లి ఏఎన్ఎం సుమతి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థులు ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు https://tgcet.cgg.gov.inద్వారా ఆన్లైన్‌లో ఫిబ్రవరి 01వ లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమన్నారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా అవుసుల భవాని

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్‌కు చెందిన అవుసుల భవాని నర్సింలుచారిని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా నియామకం అయింది. ఈ మేరకు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ నాయకురాలు అల్కాలాంబ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతరావులు నియామాక పత్రాన్ని మెయిల్ ద్వారా అందజేశారు. ఈ క్రమంలో మెదక్ ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ షేట్కార్, యువనేత సాగర్ షేట్కార్‌ను అవుసుల భవాని బుధవారం మరాద్యపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికకు సహకరించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జనార్దన్, కాంగ్రెస్ పార్టీ మండల లీగల్ సెల్ అధ్యక్షులు రాజేష్ కుమార్, పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి, నాయకులు, సత్యం హరికిషన్, సంగమేశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేందుకే స్పోర్ట్స్ డే



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించేందుకే స్పోర్ట్స్ డే నిర్వహిస్తున్నట్టు ఆర్ఎల్ఆర్ పాఠశాలల చైర్మెన్ లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక ఆర్ఎల్ఆర్ పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు బుధవారం నిర్వహించిన ఆట పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఒక్కొక్క విద్యార్థికి ఒక్కోరకమైన నైపుణ్యత ఉంటుందని.. ఆ నైపుణ్యాలను ఉపాధ్యాయు లు, అధ్యాపకులు గుర్తించి ప్రోత్సహించాలన్నారు. అప్పుడే ఆ విద్యార్థి ఆ రంగంలో రాణించగలుగుతాడన్నారు. ఆర్ఎల్ఆర్ పాఠశాలలో ప్రిన్సిపాల్ కవితారెడ్డి విద్యార్థులను ప్రోత్సహించేందుకు చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న చింతా సాయినాథ్

నవతెలంగాణ-సంగారెడ్డి



విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ తప్పనిసరని అని బీఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్ పేర్కొన్నారు. వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు మహ్మద్ శర్ఫోద్దీన్ అహ్మద్ ఉద్యోగ విరమణ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చింత సాయినాథ్ పాల్గొని శాలువాతో సన్మానించి, పూలమలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విద్యాసాగర్, ఎంజి అన్వార్, మసూద్ ,షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-పటాన్‌చెరు

పట్టణంలో విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు పట్టణ ఏఈ జగదీశ్వరరావు తెలిపారు. 33/11కేవీ పటాన్‌చెరు పట్టణ సబ్‌స్టేషన్ నుంచి విలువడే ఆల్ పీ డర్స్ మెయింటెనెన్స్, కొత్త సర్వీసులు రిలీజింగ్ చేయడం, చెట్లు కొట్టి వేయటం వంటి మరమ్మతులు ఉన్నందున పటాన్‌చేరు టౌన్ ఫీడర్, ఇండస్ట్రియల్ ఫీడర్, అల్విన్ ఫీడర్, శాంతి నగర్ ఫీడర్, ఎం ఐ ఏ -1 ఫీడర్, ఎంఐఏ-2 ఫీడర్,హై-పవర్ ఫీడర్, బిఎస్ఎన్ఎల్ ఫీడర్, న్యూ ఫీడర్, కంజర్ల ఫీడర్, న్యూ మార్కెట్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు చెప్పారు. వినియోగదారులు ఎలక్ట్రిసిటీ సిబ్బందికి సహకరించాలన్నారు.

## పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉచిత సర్వీస్ పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ నారాయణఖేడ్‌రూరల్

2024-25లో నూతనంగా నియమితులైన ఉపాధ్యా యులకు పీఆర్టీయూ నాగిలిగిద్ద మండలాధ్యక్షులు శేరికర్ రమేష్, ప్రధాన కార్యదర్శి నాగ్‌నాథ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత సర్వీస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేయడం పీఆర్టీయూ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ మన్మథ కిషోర్, కాంప్లెక్స్ హెచ్ ఎం శంకర్, జిల్లా అసోసియేషియేట్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, సూర్యకాంత్ జీవన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ పట్టణంలో ఈనెల 12న స్వామి వివేకానంద ముకుంద 26వ జయంతి సందర్భంగా బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఓం ప్రకాష్ తెలిపారు.. యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు



నవతెలంగాణ-సదాశివపేట

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాల స్థాయి ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులు వైష్ణవి మరియు సానియాలకు పోల ఫౌండేషన్ తరపున పోల శ్రీనివాస్ తన తండ్రి బ్రహ్మానందం జ్ఞాపకార్థం సిల్వర్ మెడల్స్‌ను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాణంలో..
# ప్రయివేటు విద్యాసంస్థలు పాలు పంచుకోవాలి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-పటాన్‌చెరు




విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే గురుతర బాధ్యత తో నవసమాజ నిర్మాణంలో ప్రైవేటు విద్యాసంస్థలు పాలు పంచుకో వాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పటాన్‌చెరు పట్టణ శివారులోని పాటి చౌరస్తా ఎస్‌విర్ గార్డెన్‌లో బుధవారంఏర్పాటు చేసిన టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర కార్యవర్గ సమావే శంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం విద్యార్థులు ప్రయివేటులో చదువుతున్నారన్నారు. ప్రయివేటు పాఠశాలల విద్యాసేవలు కొనియాడదగినవ న్నారు. సమాజంలో ప్రయివేటు విద్యాసంస్థలకు గుర్తించదగ్గ స్థానం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలతో పాటు ప్రయివేటు పాఠశాలలు కూడా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయన్నారు. ప్రయివేటు విద్యాసంస్థలు వ్యాపార దృష్టితో కాకుండా భావి భారతపౌరులకు విద్యాబుద్దులు నేర్పుతున్నామనే ధ్యాసతో సహకరించాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ రెండు రంగాలు సమానంగా ప్రయాణిస్తేనే విద్యారంగం బలోపేతం అవుతుందన్నారు. టీఆర్ఎస్ఎంఏ సంఘం పనితీరు విద్యావ్యవస్థను బలోపేతం చేసేలా ఉందన్నారు. ప్రయివే టులో పనిచేసే టీచర్లు, ఇతర సిబ్బంది సమస్యలను గుర్తిస్తామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి చూపడంలో ప్రయివేటు యజమాన్యాల పాత్ర గణనీయంగా ఉందన్నారు. వారి డిమాండ్లు, సలహాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. నాణ్యమైన విద్యను అందజేసే గురుతర బాధ్యతను స్వీకరించి నవసమాజ నిర్మాణంలో పాల్పంచుకోవాలని కోరారు.

**ప్రయివేటు పాఠశాలల సమస్యలు సీఎంకి వివరిస్తా..**

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

ప్రయివేటు స్కూల్స్ యజమాన్యాలు సూచించిన సలహాలను, వారికున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. టీఆర్ఎస్ఎంఏ సమావేశాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రయివేటు స్కూల్ యజమాన్యాలకు, ప్రయివేటు టీచర్లకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ఎంఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మధుసూధన్, రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమేశ్ రావు, రాష్ట్ర ట్రెజరర్ పీరాఘవేందర్‌రెడ్డి, విలియం జెమ్స్, ప్రభాకర్‌రెడ్డి, సాయితేజ, ఉమామహేశ్వరరావు, ముహమ్మద్ ఇస్తియాబ్ గుల్షన్, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బకాయి డీఏలను వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-వట్‌పల్లి

కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని.. బకాయి ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి చంద్ర ప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని దేవూనూర్ ఉన్నత పాఠశాలలో ఎస్సై విటల్ చేతుల మీదుగా టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 నెలలు గడిచిన పియర్సీని అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ రాథోడ్ దేవ్‌సింగ్, మండల శాఖ అధ్యక్షులు లక్ష్మణ్, ఎండి సయ్యద్, ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, అకాడమిక్ సెల్ కన్వీనర్ కార్తీక్ కుమార్, జీవో కమిటీ కన్వీనర్ ఆనంద్ కుమార్, నాయకులు రిత్విన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్ బ్రాంచ్ ద్వారా సత్‌ఫలితాలు

**మాదకద్రవ్యాల నిర్మూలనకు మంచి కృషి**

**డీజీ అభిలాష బిస్త్**

నవతెలంగాణ-సంగారెడ్డి



మాదకద్రవ్యాల నిర్మూలనకు సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ బ్రాంచ్ ద్వారా సత్‌ఫలితాలు వస్తున్నాయని డీజీ అభిలాష బిస్త్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రాష్ట్ర డీజీపీ జితేందర్ ఆదేశాలతో సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. ముందుగా డీజీకి ఎస్పీ చెన్నూరి రూపేష్ పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు. అనంతరం డీజీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పరేడ్ గ్రౌండ్‌లో సిబ్బంది పరేడ్, టర్న్ అవుట్ మాబ్రిల్ డ్రిల్, వెపన్ డ్రిల్ తనిఖీ చేశారు. అనంతరం ఆరుమ్డ్ రిజర్వ్ కార్యాలయం, ఆయుధగారాన్ని తనిఖీ చేశారు. మోటార్ వెహికల్ సెక్షన్‌లో ఇన్‌స్పెక్షన్ చేస్తూ 5 ఎస్ రికార్డ్‌లను తనిఖీ చేశారు. ప్రతీ ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో సెక్షన్ సిబ్బందితో మాట్లాడుతూ.. సిబ్బంది బిల్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాల ని, సిబ్బంది సర్వీస్ బుక్ ఆన్లైన్/ ఆఫ్ లైన్ మెయింటెనెన్స్ సక్రమంగా ఉండాలన్నారు. పోలీస్ సిబ్బంది రావాల్సిన ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్, క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలన్నారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ గత సంవత్సరంలో జరిగిన క్రైమ్స్, నేరాల నివృత్తికి జిల్లా పోలీసు శాఖ తీసుకున్న చర్యలు, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటు చేసిన ఎస్-ఎన్ ఏ బి, ట్రాఫిక్ రద్దీ నివారణకు తీసుకున్న చర్యల గురించి డీజీకి వివరించారు. అనంతరం డీజీ అభిలాష బిస్త్ మాట్లాడుతూ.. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం మంచి ఫలితాలను తీసుకురాడం జరిగిందని, జిల్లా పోలీసుల పని తీరును అభినందించారు. గతేడాది భర్తీ అయిన పోలీసు కానిస్టేబుల్స్‌తో సిబ్బంది జీరాట తీరిందన్నారు. మహిళా సిబ్బంది అన్ని రకాల విధులను నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పూర్తి నిబద్ధతతో నిర్వ హించాలని సూచించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, అధికారులు సిబ్బంది ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఏ ఒక్కరూ తప్పు చేసిన మొత్తం పోలీసు శాఖకు చెడ్డ పేరు వస్తుందన్నారు. సిబ్బంది హెల్త్ విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ మల్టీ జోన్-II ఐజి వి.సత్య నారాయణ, అదనపు ఎస్పి (అడ్మిన్) ఎ.సంజీవ రావ్, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి డీఎస్పీ లు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి జిల్లా ఇన్‌స్పెక్టర్, ఆర్ఐలు తదితరులు ఉన్నారు.

## బహుళ లక్ష్యాలతో స్పాడెక్స్ మిషన్

నవతెలంగాణ-పటాన్‌చెరు



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) డిసెంబర్ 30న అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పాడెక్స్ మిషన్ బహుళ లక్ష్యాలతో కూడుకున్నదని, భవిష్య పరిశోధనలకు మరింత ఊతమిచ్చేదని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్ సీ) పూర్వ డిప్యూటీ డైరెక్టర్ పద్మజ యల మంచిలి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాల జీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇస్రో సంచలనాత్మక స్పాడెక్స్ మిషన్‌తో సంబంధం ఉన్న అనేక సాంకేతిక సవాళ్లను ఆమె వివరించారు. స్పాడెక్స్ మిషన్ కేవలం ఉపగ్రహ ప్రయోగం మాత్రమే కాదని, స్పేస్ డాకింగ్ ప్రయోగంపై దృష్టి సారించిన సమగ్ర చొరవను సూచిస్తోందని పద్మజ ఉద్ఘాటించారు. పలు స్టార్టప్‌లు, విశ్వవిద్యాలయాల సహకారంతో మొత్తం 24 పేలోడ్లతో ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే ఉపగ్రహ తనిఖీ, మరమ్మతు, అంతరిక్ష శిథిలాల తొలగింపు, మానవ అంతరిక్ష కార్యక్రమాలు, అంతరిక్ష కేంద్రాల నిర్మాణం, ఫార్మేషన్ ఫ్లయింగ్‌తో సహా అనేక క్లిష్టమైన విధులను సులబతరం చేస్తుంద న్నారు. అధునాతన డాకింగ్ మెకానిజమ్స్, సెన్సార్లు, యాక్యుయేటర్లు, ఖచ్చితమైన కక్ష్య నిర్ధారణ అల్గారిథమ్, స్వతంత్ర (అటానమస్) డాకింగ్ అల్గారిథమ్, ఇంటర్-శాటిలైట్ కమ్యూనికేషన్, పవర్ ట్రాన్స్ ఫర్ మెకానిజమ్స్‌తో సహా స్పేస్ డాకింగ్ లో చేపట్టే పలు వినూత్న సాంకేతికతలను వివరించారు. అంతరిక్ష వాహక నౌక యొక్క స్వయంప్రతిపత్త డాకింగ్ కోసం రూపొందించబడిన స్వీయ-హెూల్డ్ డౌన్ ఫీచర్ తో డ్యూయల్-లివర్ రిజిడైజేషన్ మెకానిజంను కూడా విశదీకరించారు. రెండెజౌస్, డాకింగ్, కాంపోజిట్ కంట్రోల్, అన్ డాకింగ్, నార్మల్ ఫేజ్ ఆపరేషన్ల దశలతో సహా డాకింగ్ టెక్నాలజీ ప్రదర్శనల క్రమాన్ని పద్మజ తెలియజేస్తూ, ఈ ఛేజర్, టార్గెట్‌లు రెండేళ్ల పాటు సేవలందించేలా రూపకల్పన చేశారన్నారు. చివరగా విద్యార్థులు లేవనెత్తిన పలు సందేహాలను కూడా నివృత్తి చేశారు. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి, సత్కరించగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎస్. కిషోర్ కుమార్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ ఎరువుల వాడకం తగ్గించాలి

నవతెలంగాణ-కల్హేర్



రైతులు కాంప్లెక్స్ ఎరువుల వాడకం తగ్గించాలని ఏడిఏ నూతన కుమార్ అన్నారు. కృష్ణాపూర్ గ్రామ శివారులో రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంటలను వ్యవసాయ విస్తరణ అధికారి కృష్ణవేణి, కల్హేర్ మండల తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కజొన్న పంట ప్రస్తుతం 25 రోజుల నుండి 60 రోజుల మధ్యకాలంలో పిలక దశలో ఉన్నంద ఎన మోగి పురుగు, కత్తెర పురుగు ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ తెగుళ్ల ఉధృతి ఎక్కువగా ఉంటే.. ఏమిటా క్లోప్రిడ్ మందుని కానీ ఎసిట మై ప్రిడ్ మందుని కానీ తగిన మోతాదులో పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా మొగి పురుగుకు క్లోరంట్రానిలిప్రోల్ 60 ఎమ్ఎల్ ఒక ఎకరానికి కానీ ఇమామేక్టిన్ బెంజోయేట్‌ను పిచికారీ చేసుకోవాలన్నారు. జొన్న పంటలో ఎకరానికి 25 కేలోల యూరియా వాడుకోవాలన్నారు. జొన్న పంట 20 రోజుల దశలో ఉన్నట్లయితే కలుపు నివారణకు ఎట్రాజన్500 గ్రాములు మరియు మెటల క్లోర్ మందును 500 ఎంఎల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే వరి పంటలో కాంప్లెక్స్ ఎరువులను అస్సలు వాడొద్దన్నారు. నాటు వేసే సమయంలో 20 20 0 13 కాంప్లెక్స్ ఎరువును వాడొద్దని.. యూరియాను నాలుగు దఫాలుగా ఎకరానికి 25 కేజీలు మాత్రమే వేసినప్పుడల్లా వేయాలన్నారు. నాటు సమయంలో అడుగు మందుగా డిఏపితో పాటుగా 20 కేజీల పొటాష్ ఎరువులు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ఒక ఎకరా వరికి 50 కేజీలు డిఏపి మాత్రమే వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, ఏఈఓ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మానసికల్లాసానికి క్రీడలు దోహదం



నవతెలంగాణ జహీరాబాద్

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ ముస్లిం యాక్షన్ కమిటీ సభ్యులు మహమ్మద్ మైజ్, డీసీసీ ఉపాధ్యక్షులు మహమ్మద్ ముల్తానిలు అన్నారు. పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో ఖిజర్ యఫై గోల్డ్ కప్ క్రికెట్ పోటీల్లో భాగంగా బుధవారం రెండు మ్యాచులు జరిగాయి. ప్రథమ పోటీలో డాలి సీసీనగర్ కర్నూల్ , ఫ్రెండ్స్ సీసీ జహీరాబాద్ జట్ల మధ్య జరిగిన పోటీల్లో డాలి సీసీ జట్టు విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. రెండో పోటీలో నేషనల్ కలిమ్ ఎలెవన్ జైనూర్ మరియు రాయల్ కర్స్ జట్ల మధ్య జరిగిన పోటీలో నేషనల్ కలిమ్ ఎలెవన్ జట్టు విజయం సాధించి సెమి ఫైనల్లో ప్రవేశించింది. ముఖ్య అతిధి ముల్తానీ పటేల్, జ్యోతి పండల్ చేతుల మీదుగా వేయి రూపాయల నగదు, ట్రోఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మెన్ రాములు నేత, ఎక్బాల్, జ్యోతి పండల్, అదం యఫై, అబుద్ యఫై, తహ యఫై, నిర్వాహక కమిటీ అధ్యక్షుడు సంతోష్ గుప్త, తులసీదాస్ గుప్త, మొయిజుద్దీన్ లష్కరి, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహెబూబ్ అలీ, రాకేష్ పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి మున్సిపాల్టీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను ఫోరమ్ నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. పోతిరెడ్డిపల్లి స్మశాన వాటికకి పోతిరెడ్డిపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలు, రెడ్డికాలనీ, విద్య నగర్, బ్యాంకు కాలనీ, 10,11,12 వార్డులకు చెందిన ప్రజలు అంత్యక్రియలు చేయడానికి వస్తారనిన్నారు. కానీ అక్కడ కనీసం నీటి వసతి, చీకటి పడితే లైటింగ్ సదుపాయాలు లేవని, ఉన్న చేతి పంపు బోర్ చెడిపోయిందని, హైమాస్ లైట్ ఉన్న పనిచేయడం లేదన్నారు. వెంటనే అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేసి, అంత్యక్రి యలకు వచ్చే వారికీ నీటి వసతి, లైటింగ్ సౌకర్యం, రోడ్డు వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్‌కుమార్, సహ కార్యదర్శి పాండురంగం, స్థానికులు మధు, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్జ్ రైతులకు, కూలీలకు పునరావాసం ఇవ్వాలి

- భూసేకరణ చట్టాని అమలు చేయాలి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్డీవో, నిమ్జ్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-జహీరాబాద్ : నిమ్జ్ రైతులకు, కూలీలకు పునరావాసం ఇవ్వాలని, భూసేకరణ చట్టాని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ, నిమ్జ్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి బి.రామచంద్ర మాట్లాడుతూ.. నిమ్జ్ పరిధిలోని కూలీలకు, భూములు ఇచ్చిన రైతులకు పునరావాసం డబ్బులను ఇచ్చి.. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎల్గోయి, ముంగి గ్రామాల్లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 123 జీవో ద్వారా మోసం చేసిందని.. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూవ ఇలిచ్చిన రైతులందరికి రూ.15 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. పునరావాసం తేల్చకుండా.. పరిశ్రమలకు భూములు కేటాయించొద్దని విజ్ఞప్తి చేశారు. భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని, ఎకరానికి 120 గజాల ప్లాటును ఇవ్వాలని డిమాండ్ చేసినారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం పరిపాలన అధికారి వంశీ కృష్ణ, నిమ్జ్ కార్యాలయం అధికారి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్గోయి, ముంగి, ముంగి తాండ, బర్దిపూర్, బుచ్చినెల్లి గ్రామాలకు చెందిన రైతులు కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు చంద్రన్న, దశరాత్, రమేష్, శంకర్, రాజు, బలప్ప, జయమ్మ, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే రిపోర్ట్‌ను పబ్లిష్ చేయాలి

నవతెలంగాణ-ఝరాసంగం



మండల పరిధిలోని బీడకన్నే గ్రామంలో అసైన్మెంట్ రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికి నిర్వహించిన సర్వే రిపోర్ట్‌ను పంచాయతీలో పబ్లిష్ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అన్నారు. ఈ మేరకు బుధవారం రైతులతో కలిసి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నెంబర్లు 42,56,101,89,106లో సర్వే నిర్వహించి మూడు నెలలు గడుస్తు న్నదని.. ఆ రిపోర్టును గ్రామ పంచాయతీలో పెడతామని రెవెన్యూ అధికారులు చెప్పినా.. ఇప్పటివరకు పెట్టలేదన్నారు. రైతులకు తెలవ కుండా ఆ రిపోర్టును పంపితే నష్టపోతారన్నారు. రైతులందరికీ న్యాయం జరిగేలా చూడాలని, సర్టిఫికెట్ ఉన్నవారికి.. కబ్జాలో ఉంటే ఆన్లైన్ చేసి ప్రొసీడింగ్ అందియాలని విన్న వించారు. లేనియెడల రైతులను ఐక్యపరిచి పోరాటాలు చేస్తామన్నారు. వినతి పత్రం అందించిన వారిలో నర్సింలు, అశోక్, మానెప్ప, శివప్ప, తదితరులున్నారు.

## యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో శ్రమదానం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో బుధవారం శ్రమధానం చేపట్టారు. మండల కేంద్రంలో నేషనల్ హైవే 765డీ రోడ్డు పక్కన చెత్తా చెదారాన్ని తొలగించారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, గ్రామ పంచాయతి కార్యనిర్వహణ అధికారి ప్రభాకర్, జిల్లా యువజన సంఘాల సమితి ప్రతినిధులు మంద భాస్కంరెడ్డి, వి.ఎం.ఎల్లయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. యువత స్వచ్ఛంద సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. గ్రామీణ పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలన్నారు. చుట్టూ పక్కల చెత్తాచెదారం వేయకుండా సంపూర్ణ ఆరోగ్య గ్రామాలుగా తీర్చిద్దాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం శ్రమదానం చేసిన చోట పశుల పాకలు ఉండడం.. ఆహార వ్యర్థ పదార్థాలు కూడా ఆ సమీపంలోనే వేయడంతో ప్రయాణికులకు కుక్కలు, పందులు, కోతులతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయన్నారు. ప్రమాదాలు సైతం జరుగుతున్నాయన్నారు. వాటి నివారణ కోసం తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఇష్టానుసారంగా వేస్తున్న వ్యర్థాలు అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లెపల్లి ప్రకాష్ విష్ణువర్దన్, బత్తెపు ఈశ్వర్, భయన్నోల్ల దాసు, ఉప్పరి శేఖర్, కోలుకూరి పోచయ్య తదితరులున్నారు.

## దొంతి ఎల్లమ్మ బండపై అక్రమ బ్లాస్టింగులు

- రాత్రి వేళల్లో బ్లాస్టింగులు చేస్తున్నారని గ్రామస్తుల మండిపాటు
- అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని దొంతి గ్రామ శివారులోని కుందలమ్మ చెరువుకు అతి సమీపంలోని ఎల్లమ్మ బండపై రాత్రి వేళల్లో కొందరు అక్రమార్కులు దర్జాగా కంప్రెషర్‌లతో అక్రమంగా బ్లాస్టింగులు చేస్తున్నారని దొంతి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లమ్మ బండ మీద పగటి వేళల్లో బండలకు రంధ్రాలు చేస్తూ వాటిలో పేలుడు రసయనాలను నింపి ఉంచి రాత్రి సమయంలో అందరూ నిద్రించిన తర్వాత బ్లాస్టింగులు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బ్లాస్టింగుల వల్ల వచ్చే పెద్ద, పెద్ద శబ్దాలతో ఇండ్ల గోడలు బీటలు వారుతున్నాయని, పెద్ద శబ్దంతో భయపడాల్సి వస్తుందని ఆరోపించారు. బ్లాసింగులతో లేచిన పెద్ద పెద్ద



కంకర రాళ్లు వచ్చి ఇండ్ల మీద పడటంతో ఇండ్ల రేకులు, పెంకలు పగిలిపోతున్నాయని గ్రామస్తులు మండిపడుతున్నారు. పంట పొలాలలో రాళ్లు వచ్చిపడటంతో పొలం దున్నడానికి ఎన్నోరకాలుగా ఇబ్బందులు పడుతున్నామని, సమీపంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నాగాని అధికారులెవ్వరు కూడ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి దొంతి ఎల్లమ్మ బండపై అక్రమ బ్లాస్టింగులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## టీపీటీఎఫ్ జీ.వో బుక్ ఆవిష్కరించిన డీఈవో

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) డైరీతో పాటు ప్రచురించిన ప్రభుత్వ ఉత్తర్వుల బుక్‌ను సంగారెడ్డి జిల్లా శాఖ విద్యాధికారి వెంకటేశ్వర్లు బుధవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి జీ.వో పుస్తకం చాలా ఉపయోగపడుతుందని, ఈ ఉత్తర్వుల పుస్తకం ప్రచురించి ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు వై.అశోక్‌కుమార్, జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, జిల్లా ఉపాధ్యాయురాలు మర్రి ప్రశాంతి, సీనియర్ నాయకులు బి.రాములు తదితరులు పాల్గొన్నారు.



## అమీన్పూర్ అభివృద్ధికి సహకరించండి

నవతెలంగాణ-అమీన్‌పూర్



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావును అమీన్పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. హైదరాబాదులోని ఎంపీ నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రగతిని వివరించారు. రోజురోజుకి మున్సిపల్ పరిధి విస్తరిస్తున్న క్రమంలో ఇందుకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నామన్నారు. ఎంపీ నిధుల నుంచి అమీన్పూర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. త్వరలో మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగదీష్ పాల్గొన్నారు.

## ప్రమోద్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్ ప్రమోద్‌గౌడ్ పుట్టినరోజు సంద ర్భంగా ఆయనకు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భూపాల్‌రెడ్డి స్వగ్రామమైన ఖానాపూర్‌లోని తన నివాసంలో ప్రమోద్‌గౌడ్‌ను బుధవారం శాలువాతో సన్మానించారు. అనంతరం ప్రమోద్‌గౌడ్ భూపాల్‌రెడ్డిని శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో యువ నాయకులు ప్రశాంత్ సాగర్, మహేందర్ గౌడ్, నాందేవ్, హర్షవర్ధన్ గౌడ్, మణికాంత్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివకుమార్ భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే నివాళి



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని ఖానాపూర్(కే) గ్రామానికి చెందిన నామ వెంకయ్య చిన్న కొడుకు శివకుమార్ బుధవారం అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి శివకుమార్ భౌతిక కాయానికి నివాళ్లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతోపాటు మాజీ ఉపసర్పంచ్ ప్రభు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉప్పరి మోహన్ సాగర్, మారేపు సాయిలు నామ హన్మంతు, ప్రశాంత్ సాగర్, మాసంపల్లి పండరి, వెంకట్, సంతోష్, విఠల్, పండరి, నింగమయ్య, అబ్బెంద నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సిద్ధమైన క్రీడాకారులు

నవతెలంగాణ-చౌటకూర్



ఈనెల 9, 10,11 తేదీల్లో వరంగల్‌లో జరిగే 57వ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చారు. బుధవారం జరిగిన శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ అరుణ, మోహన్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉండాలని క్రీడాకారులను ప్రోత్సహించి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులకు సరిపడే జెర్సీలను, షూస్‌ను పార్కల రాంరెడ్డి, గౌని కిరణ్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె జనార్దన్‌గౌడ్, శ్రీకాంత్ గౌడ్(పీఈటీ ), నాగ గౌడ్ (పీఈటీ),త్రిశూల్ (పీడీ), స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## గురుకులాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-నారాయణఖేర్‌రూరల్

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ లింగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2025-26 సంవత్సరానికి ఐదో తరగతి నుంచి 9వ తరగతి వరకు ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్‌లకు చెందిన విద్యార్థులు ఫిబ్రవరి 1 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని.. అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం ప్రాంతంలో నేడు(గురువారం) పలు ప్రాంతాల్లో విద్యుత్ మెయింటెనెన్స్ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పాత రామచంద్రాపురం, శ్రీనివాస్ నగర్ కాలనీ, దర్గా, గార్డెన్ ఏరియా, సండే మార్కెట్, సంగీత థియేటర్ ఐదుగుళ్ల ప్రాంతం, బొంబాయి కాలనీ, ఈఎస్ఐ ఆసుపత్రి మరియు రామచంద్రారెడ్డి నగర్, నాగులమ్మ గుడి, స్నేహ లేక్ వ్యూ అపార్ట్మెంట్స్, ఎస్ ఎస్ వన్ అండ్ టు, జిహెచ్ఎంసి ఏరియా బీడీఎల్ క్వార్టర్స్ అండ్ అపార్ట్మెంట్స్, ఎల్ఐజి, హెచ్ఐజి, మ్యాక్స్ సొసైటీ, ఎంఆర్ఎఫ్ కాలనీ, యాన్సిలరి ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. కాబట్టి వినియోగదారులు తగు జాగ్రత్తలు తీసుకొని విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెకప్ సర్వే

నవతెలంగాణ-మనూర్



నాగలిగిద్దా మండలంలో ఇంది రమ్మ ఇండ్ల సూపర్ చెకప్ సర్వే కొనసా గుతుంది. ఇరకపల్లి, శాంతిన గర్‌తాండా తదితర పంచాయ తీల్లో ఎంపీడీఓ మహేష్‌రావు బుధవారం సూపర్ చెకప్ సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-మనూర్

మనూర్, నాగలిగిద్దా మండలాల పరధిలోని మావినెల్లి, ఎన్‌జి హుక్రాన గ్రామాలకు చెందిన పలువురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను జిల్లా కాంగ్రెస్ నాయకులు పి.సుధాకర్ రెడ్డి బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో చెక్కులు పంపిణీ చేసినట్టు సదరు నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో మనోహర్ పాటిల్, జానీ పటేల్, ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పేకాటస్థావరంపై పోలీసుల దాడి

నవతెలంగాణ-కోహిర్



మండల పరిధిలోని గొట్టిగరుపల్లి గ్రామశివారులో పేకాట ఆడుతున్నా రన్న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో బుధవారం దాడి చేశారు. పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు పట్టుకుని.. వారి వద్ద నుంచి రూ.6500, 5 సెల్‌ఫోన్లు, 7 బైకులు స్వాధీనం చేసుకున్నారు.

## జొన్న పంటను పరిశీలించిన ఏఈఓ



నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్దా మండలంలోని ఉట్పల్లి, ఎనకపల్లి తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసిన జొన్న పంటలను ఏఈఓ సంతోష్ కుమార్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తెగులు రాకుండా మందులు వాడాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## రామలింగరెడ్డినే మండలాధ్యక్షుడిగా కొనసాగించాలి

నవతెలంగాణ-కోహిర్



కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడిగా రామలింగారెడ్డినే కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు మల్లికార్జున్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ అంజయ్య బాబుజి, మధుకర్ రెడ్డి, రత్నయ్య అన్నారు. మండలంలోని కోహిర్ చౌరస్తా ఎస్ఎస్ దాబా వద్ద బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలాధ్యక్షుడిగా రామలింగారెడ్డిని కొనసాగించడం సరికాదని ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఖండిస్తున్నామన్నారు. వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలన్నారు.

# ఆహా ఏమి రుచి.. తినరా మైమరిచి





- బృందావన్ క్యాంటీన్‌లో న్యాచురల్ వంటకాలు
- మహిళా గ్రూపుల ఆధ్వర్యంలో మూడు నెలల కిందటే ఏర్పాటు
- కెమికల్స్ వాడకుండా ఆహారం తయారీ..
- ఇంటి వంటకాలు తీరుగా ఉన్నాయంటూ ప్రశంసలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

'ఇందిరా మహిళా శక్తి' పథకంలో భాగంగా మహిళా సంఘాల గ్రూపు సభ్యులు ఏర్పాటు చేసిన బృందావన్ క్యాంటీన్.. శుచి, శుభ్రతతోపాటు రుచిలోనూ అందరి నుంచి ప్రశంసలు అందుకుంటోంది.ఎలాంటి కెమికల్స్ వాడకుండా.. అచ్చం ఇంటి వంటల్లాగానే అందించడం ఈ క్యాంటీన్ ప్రత్యేకత. దాంతో ఈ క్యాంటీన్‌కు వచ్చే కస్టమర్లు తృప్తిగా తినడంతో పాటు.. నిర్వాహకులను అభినందిస్తున్నారు.

నారాయణఖేడ్ పట్టణంలోని ఆక్సిజన్ పార్క్‌లో మూడు నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా ఈ క్యాంటీన్‌ను ప్రారంభించారు.మూడు మహిళా గ్రూపుల ఆధ్వర్యంలో ఈ క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. ఇంట్లో ఏ విధంగా న్యాచురల్ వంటకాలు చేస్తారో.. ఆ విధంగా గ్రామీణ, పట్టణ ప్రజలకు ఆహార పదార్థాలను అందించాలనే లక్ష్యంతో కెమికల్స్ లేని వంటకాలను ఈ క్యాంటీన్‌లో అందిస్తున్నారు. చాలా హోటల్స్ కెమికల్స్, సోడా లాంటి ప్రమాదకర పదార్థాలను వాడి.. ఆహారాన్ని వండుతుంటారు. అలాంటి ఆహారాన్ని కొంచెం తినగానే.. కడుపు ఉబ్బడం లాంటి పరిస్థితి వస్తుంది. అంతేకాకుండా అనారోగ్యం బారిన కూడా పడే అవకాశం లేకపోలేదు. దాంతో ప్రజలకు నాణ్యమైన ఇంటి ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నారు. మహిళ గ్రూపుల ద్వారా ఈ క్యాంటీన్ నిర్వహిస్తే.. మహిళలకు ఆత్మగౌర వంగా ఉంటుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి.. పూర్తి సహకారం అందించి వారిని ప్రోత్సహించారు.



**అన్ని రకాల ఆహార పదార్థాలు లభ్యం..**

ఈ క్యాంటీన్‌లో అన్ని రకాల పప్పు అన్నం, జొన్న రొట్టెలు, మల్లె జొన్న రొట్టెలు, చపాతి, పప్పు పోలేలు, పల్లి పోలేలు, గర్జలు, చక్కెర రవ్వ లడ్డు, బెల్లం రవ్వ లడ్డు, పులిహోర, జీరా రైస్, పెరుగు అన్నం, ఎగ్ ఫ్రైడ్ రైస్, ఫిష్ ఫ్రై, వెజ్ బిర్యానీ, చికెన్ బిర్యానీ, పన్నీరు, అప్పాలు, మురు కులు, కారబోంది, అరిసెలు, లడ్డు వెల్లుల్లి కారంపొడి, అవిసెల పొడి, మొలికెత్తిన విత్తనాలు, అన్ని రకముల టిఫిన్లు, ఇంకా ఇతరవంటకాలు లభిస్తాయి. రుచికరమైన వంటకాలు అచ్చం ఇంటిని తల పించేలా వంటకాలను ప్రజలకు అందిస్తు న్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇంది రా మహిళ శక్తి అక్షయ క్యాంటీన్‌ను సైతం ప్రారంభించారు.

**వంటకాలు బాగున్నాయి..**

బృందావన్ క్యాంటీన్‌లో మంచి రుచికరమైన వంటకాలు అందిస్తున్నారని నవ తెలంగాణ మెదక్ రీజియన్ మేనేజర్ రేవంత్ కుమార్ అన్నారు. ఆహారా పదా ర్థాలు సైతం న్యాచురల్‌గా పరిశుభ్రంగా ఉన్నాయని మెచ్చు కున్నారు. నారాయణఖేడ్ వచ్చిన సందర్భంగా బృందావన్ క్యాంటీన్లో ఆయన భోజనం చేశారు.

**ఇంటి భోజనాన్ని అందిస్తున్నాం..**



**- జ్యోతి, హోటల్ మేనేజర్**

పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో (ఇందిరా మహిళా శక్తి) ఇంటి భోజనం అనే కాన్సెప్ట్‌తో బృం దావన్ క్యాంటీన్ నిర్వహిస్తున్నాం. మూడు గ్రూపులకు సంబంధించి ఎనిమిది మంది సభ్యులం కలిసి క్యాంటీన్ నిర్వహిస్తున్నాం. రూ.11 లక్షల నుండి 12 లక్షల వరకు పెట్టు బడి అయింది. మాకు పది లక్షల రుణాలు మం జూరు చేస్తా మ్నారు.అందరం కలిసి ఉమ్మడిగా క్యాంటీన్‌ను నడిపిస్తున్నాం.



## మమత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని శివంపేట్, చక్రియల్, వెండికోల్ గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మమత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బాచుపల్లి వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీల అనుమతితోఈ శిబిరాలు నిర్వహించనున్నట్టు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పువ్వల నయాన్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపు మేనేజర్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. వారితోపాటు కీళ్ల నొప్పులు ఉన్నవారికి ఉచితంగా మందులు, సిరప్స్, ఐ డ్రాప్స్ అందజేశారు. అలాగే అవసరం ఉన్నవారికి బాచుపల్లిలోని తమ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్, గర్భిణీలకు ఉచిత కాన్పులు, బెడ్ సౌకర్యం, బస్సు సౌకర్యం, రక్త, మూత్ర పరీక్షలతో పాటు అన్ని రకాల ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్టు వివరించారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి రాఘవ్, అయిషా, పిఆర్ఓ సాయిప్రసాద్, స్టాఫ్ నర్సులు శ్రావణి, గౌతమి పాల్గొన్నారు.

## వికలాంగులకు ఉపాధి కల్పించడం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**వికలాంగుల జాబ్‌మేళా ప్రారంభం**

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలోని వికలాంగులకు ప్రయివేటు సెక్టార్‌లో ఉద్యోగాలు ఇప్పించి వారికి ఉపాధి కల్పించడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. జిల్లాలోని వికలాంగులకు ఉపాధి కల్పించడం కోసం జిల్లా ఉపాధి కల్పన శాఖ మహిళా శిశు వికలాం గులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళాను సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ జాబ్‌మేళాలో జిల్లాలోని వివిధ కార్పొరేట్ కంపెనీలు ప్రైవేట్ సెక్టార్ కంపెనీల్లో వారి అర్హతల మేరకు ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రత్యేకంగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వికలాంగులు సాధారణ పౌరుల వలె మెరుగైన జీవితం గడపడం కోసం ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకొని దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. జాబ్ మేళాలు సుమారు 200 ఉద్యోగాలను 32 కంపెనీలు కల్పించడానికి ముందుకు వచ్చాయ న్నారు. జాబ్ మేళాకు సుమారు 156 మంది దివ్యాంగులు హాజరయ్యారని, షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థులు 57, ఎనిమిది మంది అభ్యర్థులకు నియామకం పత్రాలు అందించడం జరిగిందన్నారు. సంగారెడ్డి జిల్లాలో సుమారు ఐదువేల వరకు వివిధ రకాల కంపెనీలు ఉన్నట్టు చెప్పారు. వచ్చే నెలలో నిర్వహించే జాబ మేళాకు జిల్లాలోని అన్ని కంపెనీలు భాగస్వామ్యం అయ్యేలా చూడనున్నట్టు.. తద్వారా ఎక్కువమంది దివ్యాంగులకు ఇతర నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టన ఎన్నట్లు కలెక్టర్ తెలిపారు. తక్కువ సమయంలో జాబ్ మేళా ఏర్పాటుకు కృషిచేసిన జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి అనిల్ కుమార్జిల్లా మహిళా సంక్షేమ అధికారిని లలిత కుమారిలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్ర మం లో సంబంధిత శాఖల అధికారులు, యూత్ ఫర్ జాబ్స్ మేనేజర్ అశ్విన్, వివిధ కంపెనిల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రిజర్వాయర్లతో ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ఈనెల 20వ తేదీలోపు బొల్లారం, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నిర్మించిన నూతన రిజర్వాయర్ల ద్వారా మంచి నీటి సరఫరా ప్రారంభించనున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. జలమండలి అధికారులు, మున్సిపల్ చైర్మెన్‌లతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఓఆర్ఆర్ పరిధిలోగల మున్సిపాల్టీల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన రిజర్వాయర్లు నిర్మించడంతోపాటు పైప్‌లైన్లు వేయనున్నట్టు చెప్పారు. ప్రధానంగా బొల్లారం మున్సిపల్ పరిధిలో రెండు మిలియన్ లీటర్ల సామర్థ్యం గల రెండు రిజర్వాయర్లు, పంప్ హౌస్ పనులు పూర్తయ్యాయని, త్వరలో మంచినీటి సరఫరా చేయనున్నట్టు చెప్పారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్‌గూడ, లాలాబావి కాలనీ, బంధం కొమ్ములలో మూడు రిజర్వాయర్లు పూర్తయ్యాయని 20వ తేదీ లోపు మంచి నీటి సరఫరా ప్రారంభిస్తామన్నారు.ఓఆర్ఆర్ అవతల బొల్లారం మున్సిపల్ పరిధిలోని నూతన గృహాలకు, అపార్ట్‌మెంట్లకు సైతం మంచినీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నా మన్నారు. అమీన్పూర్, తెల్లాపూర్, బొల్లారం మున్సిపల్ పరిధిలో అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు మున్సిపాల్టీల నుండి ఐదు కోట్ల 40 లక్షలు కేటాయి బస్తున్నట్టు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కొల్లూరు, ఉస్మాన్‌నగర్‌లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో ఇప్పటికే 15,000 మంది లబ్దిదారులు నివసిస్తున్నారని, ఇందుకు అనుగు ణంగా సమస్యలు లేకుండా మంచినీటిని అందించాలని అధి కారులను ఆదేశించారు. నూతన రిజర్వాయర్ల ఏర్పాటుకు స్థలాలను ఎంపిక చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రాబోయే వేసవిలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జలమండలి డైరెక్టర్ ఆఫ్ ప్రాజెక్ట్స్ శ్రీధర్, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, జలమండలి జనరల్ మేనేజర్ సుబ్బారాయుడు, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డీజీఎంలు చంద్రశేఖర్, శివ, సోమిరెడ్డి, బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు మహదేవరెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



జిహెచ్ఎంసి పరిధిలోని పటాన్‌చెరు, రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్ల పరిధిలో పాత విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు డివిజన్లో పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ స్తంభాల స్థితిపై సమగ్ర నివేదిక అందిం చాలని ఆదేశించారు. పాడైపోయిన విద్యుత్ దీపాల స్థాన ంలో నూతన వాటిని బిగించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న వేసవికాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకో వాలన్నారు. శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించి నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించా రు. విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు నిధుల సమస్య ఏర్పడితే తనదృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి విద్యుత్ విభాగం ఈఈ మల్లికార్జున్, డీఈ లక్ష్మీ ప్రసన్న, ట్రాన్స్కో ఏడి సంజయ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే కేసులా?

నవతెలంగాణ-జోగిపేట



ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే.. అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని.. రైతులకు రూ.15వేల రైతుబంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జోగిపేటలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజాపాలన పేరుతో గద్దెనెక్కి సంవత్సరం గడిచిపోయినా.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతు న్నారన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే కేటీఆర్, హరీశ్‌రావు, కవితలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. అందోల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రతీపోలీస్ స్టేషన్లో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై సంవత్సర కాలంలో సుమారుగా 5 చొప్పున కేసులు నమోదు అయ్యాయన్నారు. అక్రమ కేసులకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బెదిరిపోయే పరిస్థితి లేదన్నారు. ఎన్ని కల్లో రాజ్యాంగం పట్టుకొని ప్రతీ ఇంటికి తిరుగుతూ ఓట్లు వేయించుకున్నారని, ఇప్పుడు రాజ్యాంగం కల్పించిన హక్కులను, స్వేచ్ఛను కాంగ్రెస్ హరించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. వారు చేస్తున్న తప్పు, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేసే ప్రయత్నం చేస్తు న్నార న్నారు. రాష్ట్రంలో హక్కులను కాపాడాలని నల్ల మూతికి కట్టుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్‌లు పి.నారాయణ, డీబీ. నాగభూషణం, మాజీ ఎంపీపీ జోగు బాలయ్య, మాజీ జెడ్పీటీసీ కె.రమేష్, ఆయా మండలాల అధ్యక్షులు శివకుమార్, వీరప్ప, వీరారెడ్డి, నర్సింలు, విట్టల్, జిల్లా నాయకులు లింగాగౌడ్, మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంతూర్ శశికుమార్, మండల నాయకులు చాపల వెంకటేశం, మాణిక్ రెడ్డి, బీర్ల శంకర్, ఊస నాగరాజు, నాయి కోటి అశోక్, సాయి కుమార్ (పింటూ), విజయ్ కుమార్, రఫిక్, మొగులయ్య, రాజు, గోపాల్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన ఉండాలి





నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థులకు గ్రామీణ వ్యవసాయం పట్ల అవగాహన ఉన్నప్పుడే ఉన్నత చదువుల్లో రాణించగలుగుతారని ప్రధాన శాస్త్రవేత్త సుచిత్ర అన్నారు. జహీరాబాద్ మండలంలోని రంజోల్ రైతువేదికలో కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల రాజేంద్రనగర్ విద్యార్థులతో రైతు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కాగా గత మూడు నెలలుగా గ్రామంలో ఉండి రైతులు చేపడుతున్న వ్యవసాయ కార్యక్రమాలను తెలుసుకున్నా మని విద్యార్థులు తెలిపారు. అలాగే విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఫల పరిశోధన కేంద్రం సంగారెడ్డి ప్రధాన శాస్త్ర వేత్తలు మాధవి, హరికాంత్ ,మోనికా, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్త శైలజ, మండల వ్యవసాయ అధికారి లావణ్య, విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-ఝరాసంగం



మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ సెక్యూరిటీ అనే అంశాలపై విద్యార్థులకు ఎస్ఐ నరేష్ బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ సైబర్ సెక్యూరిటీ వారిలో పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అంతేగాకుండా మైనర్లు వాహనాలు నడపొద్దని సూచించారు. మైనర్లు వాహనాలను నడిపితే వాహన యజమానులతో పాటు వారిపై కూడా కేసులు నమోదు చేస్తామ న్నారు. కాబట్టి విద్యార్థులు వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తమ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లేశం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ ఆలయ నిర్మాణానికి 100 సంచుల సిమెంట్ సాయం

నవతెలంగాణ-కోహిర్



భవానిమాత-సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కోహిర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ తనవంతు సాయంగా 100 సిమెంట్ సంచులను కొత్త తాండా పెద్దలకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త-పాత తాండా అనే బేధం లేకుండా ఇరుతాండాల పెద్దలతో సమన్వయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఆయనకు తాండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేఘునాథ్ చౌహన్, కోహిర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంజవ్ కుమార్, ఖర్బారీ బానోత్ నర్సింగ్, రామావత్ శివాజీ, చౌహన్ చందర్, జితేందర్, కిషన్,మోహన్‌తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధి నవతెలంగాణ

- క్యాలెండర్‌ను ఆవిష్కరించిన గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి



నవతెలంగాణ -కౌడిపల్లి

నవతెలంగాణ 2025 క్యాలెండర్‌ను మెదక్ గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఆవిష్కరించారు. బుధవారం మండల కేంద్రం లోని కౌడిపల్లి గ్రామంలో స్వగృహం లో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ నవ తెలంగాణ పత్రిక కార్మికులు, కర్షకులకు అండదండగా ఉంటూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పత్రిక ద్వారా ప్రజలకు అందజేస్తుందన్నారు. గతంలో కార్మికుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు వార్తలు రాస్తూ ప్రభుత్వ ప్రజలకు మధ్య వారధిగా నిలిచి ఇంకో పేరు పొందిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ చిరంజీవి, కిషోర్ గౌడ్, మల్లేష్, జెకి, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో పప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాముల్ రాజ్ కోరారు గురుకులాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కోటాలో ఉన్న ఖాళీలతో పాటు టీజీఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ గౌలిదొడ్డి, అలుగునూరు, ఖమ్మం, పరిగి, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ పాఠశాల్లో ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి కామన్ ప్రవేశ పరీక్షను నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఇందుకోసం వెబ్సైట్ ద్వారా ఆన్లైన్‌లో మాత్రమే దరఖాస్తులను సమర్పించాలన్నారు. అభ్యర్థులు ఫిబ్రవరి 1వ తేదిలోగా దరఖాస్తులు చేసుకోవాలని, ఫిబ్రవరి 23వ తేదిన ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

## గీతా స్కూల్‌లో విషయ వైజ్ఞానిక ప్రదర్శన

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ గీతా స్కూల్‌లో విషయ వైజ్ఞానిక ప్రదర్శనను విద్యార్థులు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు, హిందీతో పాటు సైన్స్, గణితం మొదలగు భిన్నమైన అంశాలపై విజ్ఞానాన్ని పెంచే విధంగా విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు కనబరిచారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై ఆసక్తిగా తిలకించారు. చిన్నారుల సృజనాత్మకతను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు, చైర్ పర్సన్ పి.ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్తా, ప్రిన్సిపల్ సి.హెచ్.వెంకట కృష్ణారావు, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమరాజ్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

నవతెలంగాణ-నిజాంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదా ల గురించి ప్రత్యేకమైన నివారణ చర్యలు చేపట్టిం ది. కలెక్టర్ ఆదేశాల మండ ల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద కళాబృందాలు పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని తాగి నడపడం వలన యాక్సిడెంట్లు జరిగి తమ కుటుంబాలు రోడ్డు పాలవుతాయన్నారు. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దు అన్నారు. హెల్మెట్ తప్పకుండా ధరించాలని ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని తెలిపారు. గంజాయి మత్తుమందు సేవించి వాహనాలు నడిపినట్లయితే ప్రభుత్వము లైసెన్లను రద్దుచేసి జైలు శిక్షలు విధిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలను పకడ్బందీగా అమలు చేస్తుందన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గత వారం రోజుల క్రితం ఊష నోళ్ల రామయ్య అనారోగ్యం తో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న లీల గ్రూప్ చైర్మెన్ డాక్టర్ మోహన్ నాయక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలతో పాటు 25 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గుగ్లోత్ జైల్సింగ్ నాయక్, గుగ్లోత్ శ్రీను నాయక్, మాలోత్ సుభాష్ నాయక్, గుగ్లోత్ బాబులాల్, రాజేశ్వర్ రెడ్డి, ప్రశాంత్, పావులు, మల్లేశం, రాజు, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వనభోజనంకు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులను బుధవారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ గుడి వద్దకు వన భోజనాలకు తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యా యురాలు అరుణ మాట్లాడుతూ చిన్నతనంలోనే విద్యార్థులకు దైవభక్తి నేర్పించడం కోసం వనభోజనాలకు తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం శ్రీలత, ఇంతియాజ్ భాను, శ్రీకాంత్, రాజేందర్, శ్రీనివాస్ , ప్రమీల ,ఆయా స్వరూప తదితరులు ఉన్నారు.

## కేటీఆర్‌కు, హరీశ్ రావులను కలిసిన బాలయ్య

నవతెలంగాణ-టేక్మాల్



మెదక్ జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ బాలయ్య కేటీఆర్, హరీష్‌రావులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో బీఆర్ఎస్ తరపున నిలబడి ప్రజలకు ధైర్యం చెప్పాలని హరీష్ రావు, మీ వెంట మేమున్నామని కేటీఆర్ భరోసాను కల్పించారన్నారు.

## అభివృద్దే బీఆర్ఎస్ లక్ష్యం



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మాణానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రూ.30 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబులు మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండల కేంద్రానికి 10 లక్షలు, నర్సంపల్లి కి రూ.5 లక్షలు, పెద్ద తాండాకు రూ.5 లక్షలు, వల్లూరుకు రూ.10 లక్షలు మొత్తం రూ.30 లక్షలు మంజూరు చేశారని వివరించారు. బీఆర్ఎస్ పార్టీ, పార్టీ నాయకులు అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉంటారన్నారు. కాంగ్రెస్‌ది ప్రజా పాలన చేసే ప్రభుత్వం కాదని, మాటలతో కాలక్షేపం చేసే ప్రభుత్వమని, రైతు, ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నకిలీ ఎఈపై కేసు నమోదు.



నవతెలంగాణ-శివ్వంపేట : నకిలీ విద్యుత్ ఎఈగా పరిచయం చేసుకుంటూ పలువురిని కరెంట్ బిల్లులు కట్టాలని మోసానికి పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సామ్య తాండకు చెందిన కాట్రోత్ సురేష్ గత కొంతకాలంగా గ్రామాలలో తిరుగుతూ తాను కరెంట్ ఎఈనని తెలిపి బిల్లులు వసూలు చేస్తున్నాడని తెలిపారు. లింగోజీగూడలో గ్రామపంచాయతీ వర్కర్ బిక్షపతి వద్దకు వెళ్లి తాను విద్యుత్ ఎఈనని గ్రామంలో ఎవరికైనా కరెంట్ మీటర్లు లేకుంటే తనకు రూ.250లు చెల్లిస్తే వెంటనే మీటర్ ఇస్తానని చెప్పారని, పిల్లుట్ల, లింగోజీగూడ, కొత్తపేట లైన్ మెన్‌గా పనిచేస్తున్న సురేష్‌కు నకిలీ ఎఈ సురేష్ ఫోన్ చేసి గ్రామాలలో మీటర్లు లేకుండా డోమెస్టిక్ కరెంట్ వాడుతున్నారని, మీరేం చేస్తున్నారని ఇప్పుడే మిమ్మల్ని సస్పెండ్ చేస్తున్నానని బెదిరించారని, అతని గురించి విచారిస్తే సామ్య తాండకు చెందిన కాట్రోత్ చందర్ కుమారుడు సురేష్‌గా తెలిసిందని ఎస్ఐ తెలిపారు.లైన్‌మెన్ సురేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు నకిలీ ఎఈ సురేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-మెదక్ : మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిర మహిళా శక్తి పథకంతో మహిళల్ని కోటీశ్వర్లుగా తయారు చేయనున్నట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. ఇందిర మహిళా శక్తి పథకంతో భాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం సంచార చేపల విక్రయ వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళలకు మంచి ఆదాయం వచ్చి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి, స్ఫూర్తిగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకంలో మీసేవ, పౌల్ట్రీ, నాటు కోళ్ల పెంపకం, క్యాంటీన్లు, ఇతర 20 రకాల యూనిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. నార్సింగి మండలానికి చెందిన కళ్యాణి అనే మహిళకు రుణము, ఇతర సబ్సిడీతో రూ.10 లక్షల వరకు రుణం పొందిందన్నారు. ఇలాంటి అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి డిమాండ్

నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామాలలో అతి తక్కువ వేతనాలకు సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల కోసం ప్రభుత్వం అవలంబిస్తున్న మల్టి పర్పస్ విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ. మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ సిబ్బందికి గత 5, 6 నెలలగా వేతనాలు రావడం లేదని, తమ డిమాండ్లను నేరవేర్చాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, 51 జీవోను సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని అన్నారు. బకాయి వేతనాల చెల్లింపులలో జరుగుతున్న జాప్యంపై చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే అనేక రకాలుగా ఉద్యమాలు చేసి టోకేన్ సమ్మెకు కూడ దిగామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేదంటే ఈ నెల 10వ తేదీ తర్వాత ఎపుడైనా నిరవధిక సమ్మెకు దిగుతామని ఆయన హెచ్చరించారు. గత 5, 6 నెలల నుంచి వేతనాలు లేక కుటుంబ పోషణ భారమైందని, వేతనాలు లేక దసరా, దీపావళి పండుగలు జరుపుకోలేదని కనీసం రాబోయే సంక్రాంతి నాటికైనా పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇస్తే పండగను సంతోషంగా చేసుకుంటామని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి శంకర్, బాలకృష్ణ, వసంత, స్వామి, అశోక్, వీరస్వామి, సిద్ధమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## వెయ్యి గొంతులు, లక్ష డప్పుల మరో పోరాటం

- ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మాసాయిపేట యాదగిరి మాదిగ



నవతెలంగాణ-హవేలిఘనపూర్

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న వేయి గొంతులు, లక్ష డప్పులతో మరో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మాసాయిపేట యాదగిరి మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 30 ఏళ్ల పోరాటాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో గత ఆగస్టులోనే వర్గీకరణకు హామీ ఇచ్చినప్పటికీ వర్గీకరణపై ఎటువంటి ముందడుగు వేయకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో కాలయాపన నేపథ్యంలో ఫిబ్రవరి 7న ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. 25న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జిల్లాలో పర్యటించనున్నారని, అందరు సంఘీభావం తెలపాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు మురళి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మలిశెట్టి రవి మాదిగ, ఎంఎస్ఎఫ్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు మృతి

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న గజ్జల ఎల్లం అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. అనారోగ్యంతో మృతి చెందిన ఎల్లం కుటుంబ సభ్యుల్ని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పురపాలక పరిధిలో పారిశుధ్య కార్మికునిగా ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తూ, ఎల్లం మరణించడం బాధాకరమని సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కుటుంబ సభ్యులను ఆదుకుంటామని, కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

## అంబరాన్నంటిన ఆర్పీఎల్ సంబరాలు

- క్రీడాపోటీలను ప్రారంభించిన సీఐ వెంకటరాజా గౌడ్



నవతెలంగాణ-రామాయంపేట

ప్రతి సంవత్సరం అట్టహాసంగా జరిగే రామాయంపేట ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. జొన్నల బాలు స్పాన్సర్ చేస్తున్న ఈ పోటీలు మంగళవారం రాత్రి సిద్దిపేట చౌరస్తాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జెర్సీ, కప్పును ఆవిష్కరించారు. ప్రత్యేక విద్యుత్ దీపాల వెలుగులో, బాణాసంచా శబ్దాల మధ్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ కళాశాల మైదానం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఘనంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. బుధవారం రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్ ఆర్పీఎల్ క్రీడా పోటీలు ప్రారంభించారు. స్నేహపూర్వక వాతావరణం లో ఆటలు ఆడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, నిర్వాహకులు బసన్నపల్లి మల్లేశం, ఉమా మహేష్, ఆర్కే మల్లేశం, సుభాష్ రాథోడ్, సంతోష్, ఆర్పిఎల్ టీంల ఓనర్స్ పుట్టి రాజు, రాంకీ, రాజేష్, విక్కీ, డాక్టర్ సతీష్, సృజన్, జమ్మూ, దోమకొండ శ్రీను, అలీం, ఏలీయా, సందీప్ రెడ్డి, సుజిత్ రెడ్డి, రోహిత్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు

## సమాజ వికాసం పొందాలంటే గ్రంథాలయం ఎంతో ముఖ్యం

- గ్రంథాలయ చైర్మెన్ చిలుముల సుహాసిని రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

సమాజ వికాసం పొందాలంటే గ్రంథాలయం ఎంతో ముఖ్యమని మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చైర్మెన్‌తో పాటు గ్రంథాలయ సెక్రెటరీ వంశీకృష్ణ మండల కార్యాలయం పక్కన ఉన్న పంచాయతీరాజ్ భవనాన్ని పరిశీలించారు. గతంలో గ్రంథాలయ భవనం కోసం నిర్మించిన భవనంలో పంచాయతీరాజ్ భవనం కొనసాగడం తో ఆ భవనాన్ని గ్రంథాలయం సొంత భవనంలోకి మారుస్తామని తెలిపారు. ప్రస్తుతం పంచాయతీరాజ్ భవనం కొనసాగుతుండడంతో పక్క భవనంలోకి పంచాయతీరాజ్ భవన్ కార్యాలయాన్ని మార్చి ప్రస్తుతం కొత్త కాలనీలో ఉన్న గ్రంథాలయాన్ని సొంత భవనంలోకి మార్చి ఎక్కువ మంది పాఠకులు వచ్చే విధంగా చూడడంతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించే అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచి యువత కు గ్రంథాలయం ద్వారా మంచి విజ్ఞానాన్ని అందించే విధంగా చూస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ప్రభాకర్, అడ్వకేట్ చిరంజీ వి, ఏటీఎం సంగమేశ్వర్, పి ఆర్ ఏఈ మారుతి, అడ్వకేట్ చిరంజీవి, కిషోర్ గౌడ్, జేకి పాల్గొన్నారు.

## జిల్లా గెజిటెడ్ అధికారుల క్యాలెండర్ ఆవిష్కరణ

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మెదక్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులను అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా చేసి ప్రజలకు చేర్చాలని గెజిటెడ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏ.విట్టల్, కార్యదర్శి నాగభూషణం, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య కోశాధికారి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు వేణు, ఏఆర్ మహేష్, సౌజన్య మధులత, జెంట్స్ సెక్రెటరీ నాగరాజు, హరి వెంకటప్రసాద్, బాల్నర్సయ్య శిరీష, స్వరూప, రాథోడ్ ఆర్గనైజర్ సెక్రెటరీ సుదర్శన్ యాదగిరి, పబ్లిసిటీ సెక్రెటరీ వెంకట రాజశేఖర్, ఆఫీస్ సెక్రటరీ బాల్ రెడ్డి, కల్చరల్ సెక్రెటరీ నరేందర్, జావేద్ అలీ సుధాకర్, పి మహేష్, కిష్టయ్య లింగేశ్వర్, గంగాధర్, జిల్లా అధికారులు డిపిఆర్ఓ రామచంద్ర రాజు, డిపిఓ డిఆర్డిఏ సిపిఓ అన్ని శాఖధిపంతులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-నార్సింగి



జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రం లో స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత, బ్యాంక్ సంబంధిత వివరాలు అపరిచితుల వ్యక్తులతో పంచుకో వద్దని సూచించారు. ఫోన్‌లలో ఎలాంటి ఓటీపీ అయినా గానీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే యొక్క కేవైసీ వివరాలను అప్‌డేట్ చేయమని వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించ కూడదన్నారు. నేరగాళ్లు రోజుకో కొత్త పంథాలో మోసాలకు పాల్పడుతున్నారని అప్రమత్తత అవసరమన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబరు పై ఫిర్యాదు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తూ మండల కేంద్రంలో వాహనాలు ఎక్కువగా రాంగ్ రూట్లో నడుపుతున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందని, దాని వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. దూరం ఎక్కువైనా గాని సరైన రూట్లో ప్రయాణించి ప్రమాదాలను నివారించాలన్నారు. కారులో ప్రయాణిస్తున్న వారు సీట్ బెల్ట్, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేయడం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం, రాంగ్ రూట్లో వాహనాలు నడపడం, ట్రిబుల్ రైడింగ్ అన్ని చట్ట రీత్యా నేరమని, ప్రమాదకరమని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు ట్రాలీ ఆటో, ఆటో డ్రైవర్లు మండల ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన నిధులను ఎమ్మెల్యే ఇచ్చారనడం విడ్డూరం

- కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంచనూరి రాజేష్



నవతెలంగాణ-నార్సింగి

మండలంలో సీసీ రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే, మండల బీఆర్ఎస్ నాయకులు తమ ఖాతాలో వేసుకోవాలని చూడడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అంచనూరి రాజేష్ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తాజా మాజీ ఎంపీటీసీ సత్యనారాయణతో పాటు పాల్గొన్న రాజేష్ మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అభ్యర్థన మేరకు జిల్లా మంత్రి కొండా సురేఖ మండలంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. అందుకు సంబంధించిన పత్రాలను ప్రదర్శిస్తూ అధికారం లో ఉన్న వారు నిధులు మంజూరు చేస్తారన్న విషయం కూడా మరిచి పోయి. అధికారంలో ఉన్న పదేళ్లలో మండల అభివృద్ధిని మరిచి ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన నిధులను తమవి అంటూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నించడం విడ్డూరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ మండలానికి నూతన 108 వాహనాన్ని మంజూరు చేస్తే దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తానే తీసుకువచ్చినట్లు ప్రారంభించారని, కనీసం మంజూరు చేసిన సీఎంకు కృతజ్ఞతలు తెలపకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు ఇకనైనా విజ్ఞతతో మెసులుకోవాలని, ప్రజలను అబద్ధాలతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.ఎస్.ఓ నాయకుడు చందూ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, సీనియర్ నాయకుడు యెమికె రాజు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లు అందజేత

నవతెలంగాణ-పాపన్నపేట



ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న మండలానికి చెందిన ఇద్దరు బాధితుల ఫోన్లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం ఠాణాలో సంబంధితులకు చరవాణీలు అందజేశారు. సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. ఫోన్ పోయినా వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని సూచించారు.



## ఘనంగా మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-మనోహరాబాద్

కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను మనోహరాబాద్ మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం 11 గంటల వరకే జిల్లా ప్రారంభమైన కాళ్లకల్ వద్ద పెద్ద ఎత్తున అభిమానులతో కిక్కిరిసిపోయింది. జిల్లా ప్రారంభంలోనే మైనంపల్లి హనుమంతరావుకు భారీ క్రేన్ సహాయంతో గజమాలతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి పెద్ద ఎత్తున అభిమానులు భారీ బైక్ ర్యాలీగా మనోహరాబాద్‌కు వస్తూ మార్గమధ్యంలోని బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ర్యాలీగా మనోహరాబాద్‌కు చేరుకున్నారు. అక్కడ ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారీ కేకును ఏర్పాటు చేయగా మైనంపల్లి హనుమంతరావు కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. అనంతరం పక్కనే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు అభిమానులు పాల్గొన్నారు. అక్కడి నుండి హనుమంతరావు భారీ వాహనాల ర్యాలీతో సిద్దిపేట జిల్లా నాచారం దేవాలయానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కరుణాకర్ రెడ్డి, ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, నాయకులు మన్నె ధర్మేందర్, నరేన్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ జావిద్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, సంతోష్ పంతులు, గోపిరెడ్డి, శ్రీహరి గౌడ్, ముప్పిరెడ్డిపల్లి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, జీడిపల్లి నవీన్, మన్నే కళ్యాణ్ లతోపాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిట్కుల్ మైపాల్ రెడ్డి మండలంలోని పారిశుద్ధ్య కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమంలో మండలంలోని 17 గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు ఆనందంగా పండగ కార్యక్రమాలను నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. హనుమంతరావు జన్మదినం సందర్భంగా జిల్లా ప్రారంభం నుంచి మనోహరాబాద్ వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ జెండాలు ఫ్లెక్సీ హోల్డింగ్‌లతో కలర్‌ఫుల్‌గా మారిపోయింది .నూతన వస్త్రాల పంపిణీ నాయకులు మన్నె ధర్మేందర్, సంతోష్ పంతులు, మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్‌లతోపాటు మండలంలోని గ్రామపంచాయతీ, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-శివ్వంపేట

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మండలంలోని మండల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. శివ్వంపేట పీఎసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, తాజామాజీ సర్పంచ్ బానోత్ సోని రవినాయక్ మైనంపల్లి జన్మదిన వేడుకల సందర్భంగా బర్త్ డే కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

### కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో..

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల నాయకులు మైనంపల్లి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగం విజయ వెంకటేష్, కొడకంచి గణేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్టు

**నవతెలంగాణ-మద్దూరు**



మండలంలోని నర్సాయపల్లి, గ్రామంలో గంజాయి సాగు చేస్తున్న మహమ్మద్ షబ్బీర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నర్సాయపల్లి, గ్రామానికి చెందిన మహమ్మద్ షబ్బీర్, అనే వ్యక్తి గత కొన్ని రోజుల నుంచి వారి ఇంట్లో గంజాయి మొక్కలను సాగు చేస్తూ గంజాయిని ఎండబెట్టి బీహార్ రాష్ట్రానికి చెందిన కూలీలకు విక్రయిస్తున్నాడని ఆయన తెలిపారు. నమ్మదగిన సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసుల సహకారంతో బుధవారం షబ్బీర్ ఇంటి వద్దకు వెళ్లి తనిఖీ చేయగా అతని దగ్గర 38 గ్రాముల ఎండిన గంజాయి ఉందని, అలాగే తన ఇంటి పెరట్లో రెండు మొక్కలు నాటి ఉండడంతో గంజాయిని మొక్కలను, అతను వాడిన సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్, కానిస్టేబుల్ శ్రీనివాస్, నాగరాజు, తదితరులున్నారు.

## ఆర్వో వాటర్ ప్లాంటును ప్రారంభించిన హరికృష్ణ

**నవతెలంగాణ-సిద్ధిపేట**



పట్టణంలోని ఎస్సీ బి ఉమెన్స్ హాస్టల్‌లో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించినట్లు కాంగ్రెస్ సిద్ధిపేట నియోజక వర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ తెలిపారు. బుధవారం అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పరిశుద్ధ నీటిని అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అతు ఇమామ్, రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి, మైనార్టీ నాయకులు కాలీముద్దీన్, డీసీసీ అధికార ప్రతినిధి బుచ్చిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుతో అధిక లాభాలు

**నవతెలంగాణ -నంగునూరు**



పామాయిల్ సాగుతో అధిక లాభాలుంటాయని మండల ఉద్యాన శాఖ అధికారి బాలాజీ తెలియజేశారు. బుధవారం నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో పామాయిల్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకాన్ని అందిస్తుందని తెలిపారు. మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనువైన భూమి ఉందని ఈ పంట సాగు చేసుకుంటే నిరంతర ఆదాయం పొందేందుకు అవకాశముందని చెప్పారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం, ఎరువులు, డ్రిప్పు సబ్సిడీపై అందిస్తుందని అన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం

**నవతెలంగాణ-మద్దూరు**




మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్‌-ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వచ్ఛంద సంస్థ సిద్దిపేట వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య బృందం వారు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన రాష్ట్రీయ బాల స్వచ్ఛంద సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సలీం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, ఏఎన్ఎం అనూష, భూషణ్ ,అధ్యాపకులు తదితరులున్నారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

**నవతెలంగాణ-మద్దూరు**

మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సామాజిక తనిఖీ 16వ ప్రజా వేదిక నిర్వహించినట్లు ఎంపీడీవో రామ్మోహన్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24లో ఉపాధి హామీ చట్టంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

**-విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి**

**నవతెలంగాణ-మర్కుక్**



మండల కేంద్రమైన మర్కుక్ గ్రామా నికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకు లు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, బీజేపీ నాయకులు సాయిరెడ్డి శంకర్ రెడ్డిల తండ్రి పోచంరెడ్డి, ఇటీవల మృతిచెందాడు. బుధవారం విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి వారిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట బీజేపీ నాయకులు అంజిరెడ్డి, తదితరులున్నారు.

## సుందరకాండ పుస్తకావిష్కరణ


**నవతెలంగాణ-సిద్ధిపేట**



శ్రీవాణి సాహిత్య పరిషత్, నాయి బ్రాహ్మణ సేవా సంఘము వారి ఆధ్వర్యంలో సుందరకాండ పుస్తకాన్ని ముఖ్యఅతిథి కొత్వాల్ చంద్రంనాయి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరకాండ సత్యనారాయణ గత 30 ఏండ్లుగా సుందరకాండ గానం చేస్తున్నారన్నారు. ఆయన చేసిన సేవ గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కవులు ఐత చంద్రయ్య, వర్కోలు లక్ష్మయ్య, పెందోట వెంకటేశ్వర్లు, అన్నల్ దాస్ రాములు, కొండపర్తి ఆనందచారి, నాయి బ్రాహ్మణలు తదితరులు పాల్గొన్నారు.

## రేబర్తిలో నర్సరీని పరిశీలించిన ఎంపీడీవో

**నవతెలంగాణ-మద్దూరు**



మండలంలోని రేబర్తి గ్రామం లోని నర్సరీని మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్, బుధవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వనమో త్సవాల వరకు మొక్కలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు రాయపోల్ విద్యార్థి

**నవతెలంగాణ-రాయపోల్**



రాష్ట్ర స్థాయి సీనియర్ ఖో- ఖో పోటీలకు రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల పిడి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖో-ఖో పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ విద్యార్థి టి.కీర్తన ఎంపికైందని, ఈ నెల 9 నుంచి 11 వరకు వరంగల్‌లో నిర్వహించే 57వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ ఖో- ఖో పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి కీర్తనను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.నాగరాజు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందిచారు.

## విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్‌లు అందజేసిన టీచర్

**నవతెలంగాణ-చేర్యాల**



చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు నాగపురి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బోకూరి బాల్ రెడ్డి బుధవారం పెన్నులు, పెన్సిల్ల తోపాటు వ్యక్తిగత ఫోటోలు ఉన్న నూతన సంవత్సర క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ. కిషన్ బాల్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.అయిల్ రెడ్డి, ఈగ అంజనేయులు, కర్రోల్ల విజయ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## టీఎస్ యూటీఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-దౌల్తాబాద్**





తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్ )దౌల్తాబాద్ మండల కార్యవర్గ సమావేశం బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి టి. యాదగిరి హాజరై దౌల్తాబాద్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని తెలియచేశారు. టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎం. రవీందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారస్‌పూర్, ఉపాధ్యక్షులు ఎం. కుమార స్వామి ప్రాథమిక పాఠశాల లింగాయపల్లి, సిహెచ్. మహేశ్వరి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల దౌల్తాబాద్, ప్రధాన కార్యదర్శి బి. మహేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దౌల్తాబాద్, కోశాధికారి జి. చందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారస్ పూర్, మండల కార్యదర్శులు ఎం. రాజశేఖర్, ఏ. పరశురాములు, జి. భానుచంద్రారెడ్డి, ఎం. నవీన్ కుమార్, ఎం.మహారాజ్, జె. విజేత. జిల్లా కమిటీ సభ్యులు ఐ. లక్ష్మి, బి. స్వప్న వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటం చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన వివిధ రాష్ట్రాల అధికారులు

**నవతెలంగాణ-సిద్దిపేట**



కేంద్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అసంక్రమిత వ్యాధులపై హైదరాబాద్‌లో జరుగుతున్న జాతీయ సెమినార్‌లో భాగంగా ఫీల్డ్ విజిట్‌లో సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న అసంక్రమిత వ్యాధులకు అందుతున్న వైద్య సేవలను ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర ప్రదేశ్ పార్థసారథి సేన్ శర్మ, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ ఆర్.వి కర్నన్, మేనేజింగ్ డైరెక్టర్ మినిస్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆరాధన పట్నాయక్, మేనేజింగ్ డైరెక్టర్ నేషనల్ హెల్త్ మిషన్ చతిస్గఢ్ విజయ్ దయరామ్, మేనేజింగ్ డైరెక్టర్ నేషనల్ హెల్త్ మిషన్ రాజస్థాన్ డాక్టర్ భారతి దీక్షిత్, సీనియర్ ఈ ఏ మినిస్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఇంద్రాణి కౌశల్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌హెచ్ఎం నాగాలాండ్ డాక్టర్ ఆకొసరహి, వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్‌సీడీ కార్యక్రమ అధికారులు సిద్దిపేటలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఎన్ సి డి సెంటర్ ను, తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్, డయాలసిస్ సెంటర్, ములుగు, మర్కుక్, కుకునూరు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మామిడియాల, నెమటూర్, ఎర్రవల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లను, బస్తీ దవాఖాన, కాలకుంట కాలనీ, పట్టణ ఆరోగ్య కేంద్రం నాసరపుర సందర్శించారు. అక్కడ జరుగుతున్న అసంక్రమిత వ్యాధుల సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను, వారికి లభిస్తున్న సేవలను అడిగి తెలుసుకుని వారికి అందిస్తున్న వైద్య సేవల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో ఆరోగ్య శాఖ అధికారుల బృందంతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి జిల్లాలో అసంక్రమిక వ్యాధుల వైద్య సేవలకొరకు ప్రభుత్వం కల్పించిన వైద్య సౌకర్యాలను, వైద్య సేవల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల డైరెక్టర్ విమల తామస్, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శాంతి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అటానమస్ హెూదా

- ప్రిన్సిపాల్.డాక్టర్ నిఖత్ అంజుం

**నవతెలంగాణ-గజ్వేల్**



స్థానిక గజ్వేల్ పట్టణం బాయ్స్ హట్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు (కో ఎడ్యుకేషన్) అటానమస్ హెూదా కల్పిస్తూ న్యూఢిల్లీలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మంగళవారం ఉత్తర్వులను వెలువరించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుం విలేకరులకు తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకి ఈ స్వయం ప్రతిపత్తి హెూదా ఐదు ఏండ్ల పాటు అనగా 2025-26 నుంచి 2029-2030 వరకు వర్తిస్తుందని పేర్కొన్నారు. కళాశాలకి ఈ హెూదా రావడం వల్ల పట్టణ ప్రజలకు విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆమె తెలిపారు. కళాశాలకి ఈ హెూదా రావడంలో తోడ్పాటు అందించిన కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర సింగ్, ఆర్జెడి డాక్టర్ యాదగిరి, అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ బాల భాస్కర్ తదితరులకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు. తదనంతరం కళాశాల, ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది బాణసంచా పేల్చి తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ గణపతి రావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి. వెంకటేష్, అకాడమీక్ కోఆర్డినేటర్ కెప్టెన్ అండ్ డాక్టర్ ఎం. భవాని, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

**నవతెలంగాణ-సిద్దిపేట**



మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. 32 వార్డు నాసర్‌పురలో మురికి కాలువలోని సిల్ట్, చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. మురికి కాలువలో సిల్ట్, చెత్త తొలగిస్తున్న సమయంలో మురికి కాలువ చుట్టూ ఉన్నటువంటి మట్టినీ సైతం తొలగించాలని, లేనియెడల ఆ మట్టి మరల మురికి కాలువల పడి నీరు నిలిచిపోతాయన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న గడ్డి, పిచ్చి మొక్కలు, చీదును తొలగించాలని ఆదేశించారు. కప్పల కుంట వద్ద ఉన్న చెత్తను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ముస్తాబాద్ రోడ్డు వైపుగా డివైడర్ల మధ్యలో ఉన్న మొక్కలు ఎండిపోవడం గమనించి వెంటనే మొక్కలకు నిరు పట్టాలని సుడా అధికారులను ఆదేశించారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఫంక్షన్ లలో వెలువడి చెత్తను వేసినట్లయితే ఫంక్షన్ హాల్ నిర్వాహకులకు రూ.25వేలు జరిమానా, గృహ యజమానులకు రూ.5వేలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పట్టణంలోని పలు వాణిజ వ్యాపారస్తుల ట్రేడ్ లైసెన్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలనీ సూచించారు. ఇదివరకే ట్రేడ్ లైసెన్స్ తీసుకున్నట్లయితే రెన్యువల్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

**నవతెలంగాణ-రాయపోల్**



మండలంలోని రామారం గ్రామంలో ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, బుధవారం స్వాధీనం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారి భాను ప్రకాష్ సంఘటన స్థలానికి వెళ్లి రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రఘుపతి, ఆర్ఐ మాట్లాడుతూ రాయపోల్ మండలం రామారం గ్రామానికి చెందిన ఎలగందుల సతీష్ తన పాత ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 19 బస్తాలు,12.80 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వెంటనే అట్టి బియ్యమును దౌల్తాబాద్ పౌరసరఫరాల గోదాంకు తరలించడం జరిగిందన్నారు. పంచనామా పూర్తి చేసిన తర్వాత చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం కొనుగోలు చేసిన, ఇతరులు అమ్మిన, అక్రమంగా రవాణా చేసిన, పేద ప్రజల పొట్టకొట్టి అక్రమ వ్యాపారం చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్న సమాచారం ఉంటే రెవెన్యూ అధికారులకు కానీ, డయల్ 100, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ,టాస్క్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా వంగ తిరుమలరెడ్డి

**నవతెలంగాణ-సిద్ధిపేట**



సిద్దిపేట రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకాగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా వంగ తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షులుగా నర్రా రామచంద్ర రెడ్డి, జనరల్ సెక్రెటరీ సద్ది నాగరాజు రెడ్డి, జాయింట్ సెక్రటరీగా అంకిళ్ల వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారిగా అంకిల్ల వెంకటేశ్వర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మాధవరెడ్డి గారి గోపాల్ రెడ్డి, తడిసిన సుమన్ రెడ్డి, ముద్దం రామచంద్రారెడ్డి, రావిపల్లి ప్రవీణ్ రెడ్డి, అందే శ్రీనివాస్ రెడ్డి, శారకొండ రవీందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తిరుమలరెడ్డి మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రతి ఒక్కరి సహకారంతో రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు కృషి చేస్తామన్నారు. కమిటీ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి, ఎన్నికల నిర్వహణ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## గజ్వేల్ అభివృద్ధికి కృషి చేయండి

- గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం జరిగింది
- గజ్వేల్‌లో ఘనంగా మైనంపల్లి జన్మదినం వేడుకలు
- మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్





**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు సహకారం అందించాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ భూమిరెడ్డి అన్నారు. హనుమంతరావు జన్మదిన సందర్భంగా స్థానిక ఇందిరా పార్క్‌లో భారీ కేకు కటింగ్ చేయడం మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమానికి హాజరైన హనుమంతరావుకు గజ్వేల్‌కు సంబంధించిన సమస్యలను భాస్కర్ వివరించారు. ఇంద్ర పార్క్ నుంచి కోట మైసమ్మ వరకు రోడ్డు విస్తరణలో అనేక మంది పేదల ఇండ్లు పోయినప్పటికీ గత ప్రభుత్వం ఇవ్వలేక పోయిందని వారు గుర్తు చేశారు. ఇందిరమ్మ పథకం ద్వారా అందరికీ న్యాయం జరిగేలా సీఎంరేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ దృష్టికి తీసుకు వస్తున్నామని అన్నారు. మైనంపల్లి సహకరిస్తే గజ్వేల్ మరింత అభివృద్ధి జరుగుతుందని వారు పేర్కొన్నారు. గజ్వేల్ లో బస్టాండ్ సమస్యతో పాటు రోడ్డు సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి నిధుల కోసం గజ్వేల్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మైనంపల్లి దృష్టికి తీసుకుపోయారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు పూర్తి కాలేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్రావు, చిట్యులం మహిపాల్ రెడ్డి, గాడి పల్లి అనూఫ్, గాడి పల్లి శ్రీనివాస్, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, నక్క రేగొండ, ఇక్బాల్, పాల్గొన్నారు.

## పట్టుకున్నారు..ఖాళీయ్యాయి

**-మండల కేంద్రంలో పోలీసులు పట్టుకున్న ఇసుక నిల్వలు ఖాళీ**

**నవతెలంగాణ-బెజ్జంకి**



అక్రమ ఇసుక నిల్వలపై అధికారులు కొరడా ఝుళిపించినట్టే ఝుళిపిస్తూ చట్టంలోని లోసుగులను అసరగ చేసుకుని అక్రమ ఇసుక రవాణకు వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.2024 డిసెంబర్ 18న, మండల కేంద్రంలో ఓ యజమాని తన భూమిలో ఎలాంటి ఇంటి నిర్మాణ అవుమతుల్లేకుండా అక్రమంగా చేసిన ఇసుక నిల్వలను పోలీసులు పట్టుకుని అక్రమ ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్‌పై కేసు నమోదు చేశారు. ఇంతవరకు అధికారులు వ్యవహరించిన తీరు ప్రశంసనీయమైనా పోలీసులు పట్టుకున్న అక్రమ ఇసుక నిల్వలు సంబంధిత అధికారుల అనుమతుల్లేకుండా పూర్తిస్థాయిలో ఖాళీ అవ్వడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండల కేంద్రంలో పోలీసులు పట్టుకున్న అక్రమ ఇసుక నిల్వలపై తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డిని వివరణ కోరగా మండల కేంద్రంలో పోలీసులు పట్టుకున్న అక్రమ ఇసుక నిల్వలపై ప్రభుత్వ నిబంధనల



ప్రకారం టెండర్ నోటీస్ జారీ చేశామని, ఎలాంటి టెండర్ అనుమతు ల్లేకుండా ఇసుక నిల్వలు మాయమ వ్వడంపై విచారణ చేపట్టి చర్యలు చేపడుతామని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

- ఎంఈఓ మాధవరెడ్డి



**నవతెలంగాణ-జగదేవపూర్**

ఫుడ్ ఫెస్టివల్‌తో పోషకాహారం ఉంటుందని, చిరుధాన్యాలతో ఆరోగ్యమని ఎంఈఓ మాధవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తిగుల్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తయారు చేసుకుని వచ్చిన వంటకాలను, పండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశంలో భాగంగా తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫుడ్ ఫెస్టివల్ వల్ల పౌష్టికాహారం పట్ల అవగాహన కలుగుతుందని తెలిపారు. సర్వపిండి, జొన్న రొట్టే, చిరుధాన్యాలతో తయారు చేసి తీసుకవచ్చిన విద్యార్థులను , తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. పోషకాహారం తీసుకోవడంతో విద్యార్థుల్లో రోగనిరోధకశక్తి పెరుగుతుందని, ఎదుగుదల ఉంటుందని వివరించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు, కనకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికళ, ఉపాధ్యాయులు సత్తయ్య, అమృతమ్మ, భాస్కర్, నాగరాజు, బాల్ రెడ్డి, పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, వివిధ పార్టీల నాయకులు దయానంద్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## పత్తి పంట అవశేషాలు పొలాల్లో వదిలేయ్యొద్దు

**నవతెలంగాణ-తొగుట**



రైతులు పూర్తిగా పత్తి తీసుకున్న తర్వాత పంట అవశేషాలను పొలాల్లో అలానే వదిలేయకూడదని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన రైతు చత్రి ఐలయ్య పత్తిని తీసుకున్న అనంతరం పంటను కలియదున్ని యాసంగి పంటగా పొద్దు తిరుగుడు సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి పంట చివరి దశలో ఉంది, చాలామంది రైతులు పంట నుంచి పూర్తిగా పత్తి తీసుకున్నారు. రైతులు పూర్తిగా పత్తి తీసుకున్న తర్వాత పంట అవశేషాలను పొలాల్లో అలానే వదిలేయకూడదని సూచించారు. ఈ అవశేషాల్లో పత్తిలో ప్రధానంగా ఆశించే కాయ తొలుచు పురు గు, గులాబి రంగు పురుగు కోశస్థ దశ పత్తి మూల ల్లో ఉండి తర్వాత పంటక ఆశిస్తాయని వివరించా రు. పంట అవశేషాలో సుమారు 30శాతం వరకు పురుగులు ఉండే అవకాశం ఉందన్నారు. కావున రైతులు పత్తి పూర్తిగా తీసేసిన తర్వాత పత్తి మూళ్లను పొలాల్లో ఉంచకుండా రోటోవేటర్ సహాయంతో భూమిలో కలయ దున్ను కోవడం వలన పంట అవశేషాలన్నీ నుజ్జు నుజ్జు అయిపోయి వీటిలో ఉన్న పురుగు చనిపోయే అవకాశాలు ఉందన్నారు. ఇలా చేయడం ద్వారా భవిష్యత్తులో కాయతొలుచు, గులాబి రంగు పురుగు ఉధృతిని తగ్గించే అవకాశం ఉందని తెలిపారు.

## డిజిటల్ అరెస్టు అనేది ఉండనే ఉండదు

- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- మర్కుక్ ఎస్ఐ దామోదర్, రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి



**నవతెలంగాణ-మర్కుక్/రాయపోల్**

సైబర్ నేరాలు ఇటీవల కాలంలో విస్తృతంగా జరుగుతున్నాయని పోలీసులు అధికారులు పేర్లు చెప్పి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని సైబర్ నేరాల పట్ల ప్రజలు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మర్కుక్ ఎస్ఐ దామోదర్, రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి అన్నారు. పాములపర్తి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఎస్ఐ దామోదర్, రాయపోల్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఎస్ఐ విక్కుర్తి రఘుపతి విద్యార్థిని విద్యార్థులకు బుధవారం సైబర్ జాగృత్ దివాస్‌లో భాగంగా సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అందులో భాగంగా డిజిటల్ అరెస్ట్ అనే విధానం లేనే లేదని , ఎవరైనా ఫోన్ ద్వారా గానీ, వీడియో కాల్ ద్వారా గానీ తాము పోలీస్, సీబీఐ లేదా ఇతర అధికారులము లేదా న్యాయమూర్తులము అని పరిచయం చేసుకుని, మీపై కేస్ నమోదు అయిందని అంటారన్నారు. బుధవారం డిజిటల్ కేస్‌లో మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నామని, భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని అటువంటి కాల్స్ ఎవరికైనా వస్తే ప్రజలు ఎవరు భయపడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికీ ఆన్లైన్లో కానీ, మరే ఇతర మార్గాల ద్వారాగానీ డబ్బులు పంపించి మోసపోవద్దని, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, ఇరుగుపొరుగు వారికి డిజిటల్ అరెస్ట్ పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. అంతే కాకుండా లోన్ ఆప్స్, సోషల్ మీడియా, ఆన్లైన్ షాపింగ్ తదితర ఇంటర్నెట్ తో సంబంధం కలిగిన విషయాలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ లతీఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు, హెడ్ కానిస్టేబుల్ యాదయ్య, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తదితరులున్నారు.

## వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

**నవతెలంగాణ-కొండపాక**



మండలంలోని దుద్దెడ గ్రామంలో కొలువైన పురాతన ప్రాశస్త్యం కలిగిన శైవ క్షేత్రం శ్రీ స్వయంభు దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికను బుధవారం ఆలయ ఆవరణలో ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు, నాయకులు ఆవిష్కరించారు. దివంగత ఆలయ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపల్లి రామచంద్రమూర్తి మార్గదర్శకంలో నిర్వహిస్తున్న శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర సేవా సమితి, చైర్మెన్ మంచాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి ఉత్సవాలను తిలకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్, సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, అనంతుల నరేందర్, మంచాల కృష్ణమూర్తి, గోనె శ్రీనివాస్, అమిరిశెట్టి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడు చేసిన వివాదాస్పద వ్యాఖ్యల పట్ల ఖండన

**నవతెలంగాణ -నంగునూరు**



కాంగ్రెస్ అధినేత, ఎంపీ ప్రియాంక గాంధీపై బీజేపీ నాయకుడు రమేశ్ బీదూరి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను కాంగ్రెస్ నంగునూరు మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. నంగునూరు మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండలం మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్‌లు మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలు మహిళ లోకాన్ని అవమానించినట్లేనని, వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అవమానకర వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ కుటుంబాన్ని విమర్శించే నైతిక హక్కు ఎవ్వరికీ లేదని, దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబసభ్యులపై విమర్శలు చేసిన చూస్తూ ఊరుకోమన్నారు. ప్రియాంక గాంధీకి బీజేపీ నాయకుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బడే అశోక్, బడుగు సదానందం, సిర్రం రాజు పాల్గొన్నారు.

## ఐనాపుర్‌లో పంచాయతీ నిధులు దుర్వినియోగం

**నవతెలంగాణ-కొమురవెల్లి**



మండలంలోని ఐనాపూర్ గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగమైనట్లు వచ్చిన ఆరోపణలపై బుధవారం డీఎల్‌పీవో మల్లికార్జున్ రెడ్డి విచారణ జరిపారు. ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి బాల్ రాజు గ్రామ పంచాయతీ నిధులను దుర్వినియోగానికి పాల్పడ్డాడని గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు తేలు ఇస్తారి గత నెల ప్రజావాణిలో కలెక్టర్ మను చౌదరికి ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ గ్రామపంచాయతీలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని డీఎల్‌పీవో మల్లికార్జున్ రెడ్డిని ఆదేశించడంతో విచారణ చేపట్టారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులను సీజ్ చేసి నివేదికను కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు డీఎల్‌పీవో తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు పనులను పరిశీలించిన కలెక్టర్, జిల్లా జడ్జి

**నవతెలంగాణ-చేర్యాల**



చేర్యాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మున్సిఫ్ కోర్టును సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి, జిల్లా న్యాయమూర్తి సాయి రమాదేవి బుధవారం పరిశీలించారు. కోర్టు ఏర్పాటుకు కావలసిన పనులను పరిశీలించి అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సతీష్, చేర్యాల తహసీల్దార్, ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

**నవతెలంగాణ-నంగునూరు**



గట్లమల్యాల గ్రామానికి చెందిన బైతి రవి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. పేద కుటుంబ పరిస్థితి గురించి గట్లమల్యాల గ్రామ కాంగ్రెస్ నాయకులు ఫోన్‌లో నంగునూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం సాయి శ్యామ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సాయి శ్యాం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు మాటూరి మల్లేశం గౌడ్, మంగళారపు వెంకటేష్, ఎర్ర రమేశ్, నీల రాకేశ్, నీల చందు, ఎడ్ల అఖిల్, దేవులపల్లి శివ, రాగుల వినయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధురాలు మృతి

**నవతెలంగాణ మద్దూరు**



ఫైల్

దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధురాలు జంగిటి లచ్చవ్వ, (95) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. 1948లో బైరాన్ పల్లి కేంద్రంగా రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో జంగిటి లచ్చవ్వ, విరోచిత పోరాటం చేసిందని గ్రామస్తులు తెలిపారు. నిజాం రజాకార్లతో పోరాటం చేసిన లచ్చవ్వకు ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధురాలుగా గుర్తించి పెన్షన్ ఇవ్వకపోవడం శోచనీయమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, ఉన్నారు.

## వింత వ్యాధితో ఆవు మృత్యువాత

**నవతెలంగాణ-నంగునూరు**



మండలంలోని ముగ్దుంపూర్ గ్రామానికి చెందిన వాసరి బాలయ్యకు చెందిన పాడి ఆవు వింత వ్యాధితో మృత్యువాత చెందింది. 15 రోజుల క్రితం ఇదే రైతుకు చెందిన ఎద్దు పాము కాటుతో మరణించింది. రూ.50 వేల విలువైన ఆవు మృత్యువాత చెందడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు. తన పశువుల పాక నుంచి వరుసగా పశువులు మృత్యువాత చెందడంతో రైతు ఆందోళన చెందుతున్నాడు. అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**నవతెలంగాణ-చేర్యాల**



చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన దొమ్మాట లచ్చవ్వకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 41వేల 500 ల సీఎం సహాయనిది చెక్కును బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ యూత్ నాలుగు మండలాల ఇంచార్జి, పార్టీ సీనియర్ నాయకులు శివగారి అంజయ్య అందజేశారు. సీఎం సహాయనిధి కోసం కృషి చేసిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఈ సందర్భంగా బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్, పట్టణ యూత్ అధ్యక్షులు యాట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆజాద్ డిఫెన్స్ అకాడమీ క్యాలెండర్ ఆవిష్కరణ

**నవతెలంగాణ-రాయపోల్**



రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి ఆజాద్ డిఫెన్స్ అకాడమీ 2025 నూతన క్యాలెండర్ బుధవారం రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సేవకు యువత నడుంబించాలని పోలీస్, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, డిఫెన్స్ వంటి రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిలో ఉద్యోగం సాధించి దేశానికి సేవ చేయాలని సూచించారు. డిఫెన్స్, ఆర్మీ రంగాలలో ఈ ప్రాంతం నుంచి ఎక్కువ మంది జాయిన్ అయ్యేటట్లు కృషి చేసి సంస్థను ఉన్నంత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మెన్ నీల చంద్రం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో అఫ్జలుద్దీన్ బదిలీ

**నవతెలంగాణ-మర్కుక్**



మర్కుక్ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన అఫ్జలుదీన్ బుధవారం బదిలీపై వనపర్తి జిల్లా మైనారిటీ అసిస్టెంట్ అధికారిగా వెళ్లారు. ఇక్కడ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆశోక్ మర్కుక్ ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్నారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తానని తెలిపారు. అనంతరం మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, గజ్వేల్ ఎంపీడీవో ప్రవీణ్ ,రిటైర్డ్ ఎంపీవో రాజలింగం, ఈజీఎస్ ఆధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులున్నారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నవతెలంగాణ-దుబ్బాక**



దుబ్బాక మున్సిపల్ పరిధి లచ్చపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 6 - 10వ తరగతుల్లో (నూతన విద్యా సంవత్సరం 2025) ప్రవేశాల కోసం ఈనెల 6 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పాఠశాల హెచ్‌ఎం సామలేటి బుచ్చిబాబు తెలిపారు. ఆరో తరగతిలో 100 సీట్లకు,7 నుంచి 10 వ తరగతిలో ఖాళీలు ఉన్న సీట్లను మాత్రమే భర్తీ చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు విద్యార్థులు రూ.125, ఓసీ లు రూ.200లు చెల్లించి ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు మోడల్ స్కూల్లో సంప్రదించాలన్నారు.

## దేశబోయిని నర్సింహులుకు ఘన సన్మానం

**నవతెలంగాణ-గజ్వేల్**




రాష్ట్ర యువజన ఉత్సవాలు ముగింపు ఉత్సవాలు హైదరాబాదులో బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులును యువజన సర్వీసులు, టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మిత సబర్వాల్, యువజన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు వీరి సేవలను కొనియాడుతూ జ్ఞాపికతో సత్కరించారు.

## వెంకన్నకు భద్రాద్రి రామయ్య ఆహ్వాన పత్రిక అందజేత

**నవతెలంగాణ-దుబ్బాక**



ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని దుబ్బాకలోని వెంకటేశ్వరాలయానికి భద్రాద్రి రామయ్య నుంచి వచ్చిన ఆహ్వాన పత్రికను బుధవారం ఆలయ కమిటీ చైర్మెన్ వడ్లకొండ శ్రీధర్‌కు శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపకులు రామకోటి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ దుబ్బాక వెంకన్నకు భద్రాద్రి రామయ్య ఆహ్వానం అందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ..ఇది తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వారి వెంట ఆలయ కమిటీ వైస్ చైర్మెన్ చింత నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి చింతరాజు, ప్రధానార్చకులు లక్ష్మీ నరసింహాచార్య పలువురున్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**నవతెలంగాణ-సంగారెడ్డి/మెదక్/సిద్దిపేట కలెక్టరేట్**

మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారయ్యిందని తెలిపారు. బుధవారం ప్రజాభవనం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్ తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కొండ సురేఖలు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియపై ప్రగతిని సమీక్షించారు. ఐదు సంవత్సరాల వ్యవధిలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఈ దిశగా మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ఆర్థిక చేయూతను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుంటూ సమర్థవంతమైన వ్యాపార లావాదేవీలతో ఆర్థిక పరిపుష్టి సాధించేలా అధికారులు తోడ్పాటును అందించాలని సూచించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం వారికి అందుబాటులో ఉన్న స్థలాన్ని, ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రధానమంత్రి పీ.ఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్లు క్రాంతి వల్లూరు, రాహుల్ రాజ్, ఎం.మనుచౌదరి, ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

**నవతెలంగాణ-మెదక్** : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం పోలీసు నూతన గ్రౌండ్‌లో మెదక్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని గౌరవ వందనం స్వీకరించి మాట్లాడుతూ డీఎస్పీ, సీఐ, ఎస్ఐ, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డు ఇలా హోదాలను పక్కన పెట్టి తమ జట్టును గెలిపించుకునేందుకు కలిసికట్టుగా పోరాడాలని పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. జిల్లాలోని రెండు పోలీస్ సబ్ డివిజన్ల నుండి, ఏ.ఆర్.హెడ్ క్వాటర్ పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ స్పోర్ట్స్ మీట్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనభరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడా పోటీలకు జిల్లా తరపున పంపిస్తామని అన్నారు. పోలీసుల అధికారలు, సిబ్బంది పాల్గొన్నారు.




## కాంగ్రెస్ 6 గ్యారంటీల పేరుతో మోసం

- రైతుభరోసా రూ.15 వేలు అని రూ.12 వేలకు తగ్గింపు
- ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి



**నవతెలంగాణ-ములుగు**

కాంగ్రెస్ 6 గ్యారంటీల పేరుతో మోసం చేసి రైతు భరోసా రూ.15 వేలు అని రూ.12 వేలకు తగించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడిచిన రైతులకు రైతు భరోసా అందించని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మాయ మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే దిశగా వెళుతుంది తప్ప ప్రజలకు మేలు చేసే పనులు చేయడం లేదన్నారు. రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా రూ.15 వేలు ఇయ్యలేమని, రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదన్నారు. రైతుభరోసా కాంగ్రెస్ ఒక ఏడాది ఎగ్గొట్టిందని దానిని కలిపి మొత్తం రైతుల ఖాతాలో జమ చేయాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై అభిలాష్



**నవతెలంగాణ-కోహెడ**

అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలను అడిగితే చెప్పవద్దని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పుల్ల అభిలాష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు బ్యాంక్ నుంచి కాల్ చేస్తున్నామని మాయమాటలు చెబితే నమ్మి క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు వివరాలను తెలపవద్దని సూచించారు. ప్రమాదవశాత్తు సైబర్ మోసానికి గురైనట్లయితే మొదటి గంటను గోల్డెన్ అవర్ అంటారని, మోసం జరిగిన గంటలో పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్‌లు నరేష్, రాజు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## బండారు శ్రీకాంత్ ఆధ్వర్యంలో మైనంపల్లి జన్మదిన వేడుకలు



**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో పీసీసీఅధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో పీసీసీ రాష్ట్ర నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గజ్వేల్ నియోజకవర్గం కాలకల్ గ్రామం నుంచి జాలిగామ వరకు భారీ ఎత్తున ర్యాలీతో బండారు శ్రీకాంత్ రావు స్వగ్రామమైన జాలిగాములో అట్టహాసంగా వేడుకలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపాల్ రావు, గజ్వేల్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, సర్పంచుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ చిటుకుల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కావేరి వెంకటరెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజిరెడ్డి, పిసిసి మైనారిటీ కార్యదర్శి ఇక్బాల్ ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మైనంపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాజు

**నవతెలంగాణ-ములుగు**



మైనంపల్లి హనుమంతరావు పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆయనను మర్యాద పూర్వకం గా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ములుగు మండల రజక సంఘం అధ్యక్షులు భూమన్న గారి రాజు.

## 'మహిళల భద్రత మా బాధ్యత '

- ఆపదలో ఉంటే 100 కు ఫోన్ చేయండి
- ఎస్ఐ గంగరాజు



**నవతెలంగాణ- దుబ్బాక**

మహిళల రక్షణ కోసం పోలీసులు, షీ టీం సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ఆపదలో ఉంటే 100కు ఫోన్ చేయాలని, "మహిళల రక్షణ మా బాధ్యత" అని ఎస్ఐ వీ.గంగరాజు స్పష్టం చేశారు. విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి వహించాలని,సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బుధవారం దుబ్బాకలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మహిళల హక్కులు, రక్షణ చట్టాల పట్ల విద్యార్థినీలకు సిద్దిపేట షీ టీమ్‌తో కలిసి అవగాహన కల్పించారు. కేజీబీవీ ఎస్ఓ స్వాతి,ఉపాధ్యాయులు,షీ టీమ్ కిషన్,మహిళా కానిస్టేబుల్ మమత,పోలీసు సిబ్బంది ప్రవీణ్,లక్ష్మీనారాయణ పలువురు పాల్గొన్నారు.

## బీజేపీ ఆఫీస్‌పై కాంగ్రెస్ గుండాల దాడి హేయమైన చర్య

- బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్



**నవతెలంగాణ-గజ్వేల్**

బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మండిపడ్డారు. గజ్వేల్ లో బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితి మీరి పోతున్నాయని ధ్వజమెత్తారు. బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి చేయడానికి సాహసం చేశారంటే కాంగ్రెస్ ఎంతకు బరి తెగించిందో అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కవ్వింపు చర్యలు వెంటనే మానుకోవాలని, బీజేపీ తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతుందని హెచ్చరించారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి మంద వెంకట్ గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు చేప్యాల వెంకట్ రెడ్డి మద్దురి నర్సింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మైస విజయ్ కిష్టా గౌడ్, వడ్డేపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి మిత్రులు

**నవతెలంగాణ-మిరుదొడ్డి**

తోటి స్నేహితుడు ఇటీవల మరణించడంతో మిత్రులందరికీ శోకసంద్రమే మిగిలిపోయింది. మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన పదవ తరగతి మిత్రుడు ఇటీవల అకస్మాత్తుగా కరెంట్ షాక్‌తో మృతి చెందిన స్వామి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. స్వామి కూతురు పేరుపై ప్రధానమంత్రి సుకన్య- సమృద్ధి యోజన ఖాతా తీసి రూ.41వేలు జమ చేసి పదో తరగతి (2005-06) మిత్రులందరం ఫిక్స్‌డ్ డిపార్ట్ చేశారు. సహాయం చేసిన పదవ తరగతి మిత్రులందరికీ స్వామి కుటుంబం హృదయ పూర్వక ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు దేవరాజు,నరేష్, యాదలింగం, స్వామి, కుమార్, నాగరాజు, పర్శరాములు, ప్రసాద్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## ధనుర్మాసం పరమ పవిత్ర మాసం

**నవతెలంగాణ-నంగునూరు**



ధనుర్మాసం పరమ పవిత్ర మాసమని, గోదారంగా స్వామి కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు సకల శుభాలు కలుగుతాయని వైదికులు రణధీరాచార్యులు చెప్పారు. నంగునూరు మండలంలోని పాలమాకుల గ్రామంలో వెంకటేశ్వరాలయంలో బుధవారం గోదారంగనాథ స్వామి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. సిద్దిపేటలోని వికాస తరంగిణి సభ్యులు, గ్రామస్తులు పల్లకి సేవ, స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం రణధీరాచార్యులు మాట్లాడుతూ వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకొని నెల రోజులపాటు తిరుప్పావై అనుసంధానం, స్వామివారి అర్చన, అభిషేకాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుర్గయ్య, సత్యనారాయణ, అశోక్, మల్లేశం, రామానుజం, బుచ్చిరెడ్డి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిమార్ట్‌ను ప్రారంభించిన ఎస్సై



**నవతెలంగాణ-కోహెడ**

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మిమార్ట్‌ను బుధవారం ఎస్సై అభిలాష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్‌లను ఆకట్టుకునే ధరల్లో నిత్యవసర వస్తువులను అందించాల న్నారు. నిజాయితీతో కూడిన బిజినెస్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాగు అజయ్, మండల నాయకులు, పాల్గొన్నారు.

## వరల్డ్ వైడ్ కాంపిటేషన్ విజేతగా మెరిడియన్ విద్యార్థి

**నవతెలంగాణ - సిద్ధిపేట**




మెరిడియన్ హై స్కూల్ బ్రాంచ్ -2లో చదువుతున్న 5 వ తరగతి విద్యార్థి ఎ.లలీత్ కుమార్ వరల్డ్ వైడ్ కాంపిటేషన్‌లో అబాకస్ అండ్ మెంటల్ అరిథ్మెటిక్‌లో మొదటి విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దినేష్ అభినందించారు. లలీత్ కుమార్ విజయం మన పాఠశాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు పాల్గొన్నారని, అందులో మన స్కూల్ విద్యార్థి మొదట విజేతగా నిలవడం గర్వకారణం అని కొనియాడారు. పాఠశాల చైర్మెన్‌లు రాజా వెంకటరెడ్డి, దేవేందర్ రెడ్డిలు విద్యార్థిని అభినందించారు.

## సైక్లింగ్‌లో విద్యార్థుల ప్రతిభ

**నవతెలంగాణ-అక్కన్నపేట**

మేడ్చల్ జిల్లా మల్కాజ్ గిరి పరిధిలో జనవరి 4 నుంచి7 వరకు జరిగినటువంటి రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో గౌరవెల్లి పాఠశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయురాలు అనంతుల జ్యోతి అన్నారు. బుధవారం ఆ విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అద్భుతమైన శిక్షణ ఇస్తూ ఆటలు రాణించేలా చేస్తున్నారని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో జంగపల్లి రేణుక, మద్దెల సంజన, శీలం శ్రీనిధి, అలాగే నిజామాబా దులో ఉమెన్స్ సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న 12 మంది మంచి ప్రతిభ కనబరిచారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నోముల చంద్రారెడ్డి, రామన్ బాబు, రైసా నస్రిన్, చందామంజుల, మాడిశెట్టి రమాదేవి, పాల్గొన్నారు.



## బాలికల పాఠశాలలో ' సైబర్ జాగృక్త దివస్ '

**నవతెలంగాణ-దౌల్తాబాద్**

"సైబర్ జాగృక్త దివస్" లో భాగంగా విద్యార్థులకు డిజిటల్ అరెస్టు మోసాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నెరగాళ్ళు గుర్తుతెలియని కాల్స్ చేసి మీ ఆధార్ కార్డ్, మీ ఫోన్ నెంబర్, మీ బ్యాంక్ అకౌంటు నెంబర్, మనీ లాండరింగ్, డ్రగ్ ట్రాఫికింగ్,సైబర్ నేరాలలో ఉపయోగించబడినదని బెదిరించి వాట్సప్ కానీ స్కైప్ ద్వారా గాని వీడియో కాల్స్ ఛేసి ప్రభుత్వ అధికారుల యూనీఫార్మ్ లు ధరించి నకిలీ ఎఫ్ఐఆర్ నెంబర్ లు, నకిలీ అరెస్ట్ వారెంట్‌లు, నకిలీ కోర్టు ఆర్డర్‌లు చూపించి "డిజిటల్ అరెస్ట్" అని బయపెట్టి అమాయకుల యొక్క బ్యాంక్ అకౌంటులలో నుంచి వారి అకౌంటులలోకి డబ్బులు బదిలీ చేయించుకుంటారు. అసలు డిజిటల్ అరెస్ట్ అనేది ఉండనే ఉండదని వారికి చెప్పడం జరిగిందన్నారు. సైబర్ నేరాలకు సంబందించిన విషయాలపై వారికి ఉన్న సందేహాలపై నివృత్తిని కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట లక్ష్మీ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జీవశాస్త్ర ప్రతిభా పరీక్షలో ద్వితీయ స్థానంలో శీర్షిక

**నవతెలంగాణ-సిద్దిపేట**



రాష్ట్రస్థాయిలో ఈ నెల 3న జరిగిన జీవశాస్త్ర ప్రతిభా పరీక్ష లోపల 45/50 మార్కులను సాధించి, రాష్ట్రస్థాయిలో స్థాయిలో ద్వితీయ స్థానంలో తొగుట మండల్ ఘనపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన శీర్షిక నిలిచిందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం విద్యార్థిని శీర్షిక మాట్లాడుతూ జీవశాస్త్ర ఉపాధ్యాయులు నవీన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజలి, పాఠశాల ఉపాధ్యా యుల ప్రోత్సాహం ఎంతో ఉందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచినందుకు డీఎస్ఓ శ్రీనివాస్, టీబీఎస్ఎఫ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, టీబీఎస్ఎఫ్ సెక్రటరీ నాగరాజు, ఆర్థిక కార్యదర్శి లింగ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అంజలి, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థినీని అభినందించారు.